



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ






| విజయవాడ | సంపుటి : 25 | సంచిక : 181 | ది.20-10-2026 | మంగళవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 25 | Issue No : 181 | Date : 20-10-2026 | Tuesday | Pages : 8 | Rs.1/- |





## రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు
# దసరా శుభాకాంక్షలు

**అమరావతి,అక్టోబర్ 19 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచే దసరా పండుగ మనకు గొప్ప స్ఫూర్తిని ఇస్తుంది. రైతన్న శ్రమకు తగిన ఫలితం, మహిళలకు సాధికారత, యువతకు మంచి భవిష్యత్తు అందించేందుకు మేం చేస్తున్న సంకల్పానికి ఆ జగన్మాత అనుగ్రహం లభించాలని ప్రార్థిస్తున్నాను. ఆ కనకదుర్గమ్మ ఆశీస్సులతో ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో విజయాలు సాధిస్తూ, అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని, ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, శాంతి సౌభాగ్యాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక ప్రకటన లో తెలిపారు.

# ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నోటిఫికేషన్

- 659 జెడ్పీటీసీ, 9,829 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు
- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా




**అమరావతి,అక్టోబర్ 19 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్‌లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నెల 14 వ తేది ఎన్నికల షెడ్యూల్‌లో ప్రకటించిన విధముగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేస్తున్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా తెలిపారు. రాష్ట్రంలో మొత్తం 28 జిల్లా ప్రజా పరిషత్‌ల పరిధిలో 659 జెడ్పీటీసీ స్థానాలకు, 659 మండల ప్రజా పరిషత్‌ల పరిధిలో 9,829 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. మొత్తం 663 జెడ్పీటీసీ స్థానాల్లో నాలుగు, 9,858 ఎంపీటీసీ స్థానాల్లో 29 స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం లేదని తెలిపారు.

**ఎన్నికల ముఖ్య వివరాలు:** రాష్ట్రవ్యాప్తంగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో సుమారు 2.81 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. వీరిలో సుమారు 1.38 కోట్ల మంది పురుషులు, 1.42 కోట్ల మంది మహిళా ఓటర్లు ఉన్నారు. ఎన్నికల నిర్వహణ కోసం జిల్లా ప్రజా పరిషత్‌లకు 28 మంది రిటర్నింగ్ అధికారులు, 659 మండల ప్రజా పరిషత్‌లకు 687 మంది రిటర్నింగ్ అధికారులు, అదనంగా 1,374 మంది అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులను నియమించనున్నారు.పోలింగ్ నిర్వహణ కోసం మొత్తం 35,333 మంది ప్రిసైడింగ్ అధికారులు, 1,41,332 మంది ఇతర పోలింగ్ అధికారుల సేవలను వినియోగించుకోనున్నారు.

**పోలింగ్ కేంద్రాలు, భద్రతా ఏర్పాట్లు:** ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల కోసం మొత్తం 35,333 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వీటిలో 9,966 సున్నితమైన పోలింగ్ కేంద్రాలు, 9,186 అత్యంత సున్నితమైన పోలింగ్ కేంద్రాలు, 16,181 సాధారణ పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు వివరించారు.

**అభ్యర్థుల డిపాజిట్, ఎన్నికల వ్యయ పరిమితి..**ఎంపీటీసీ సభ్యులుగా పోటీ చేసే ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు డిపాజిట్ మొత్తం రూ. 1,500 కాగా, ఇతర అభ్యర్థులకు రూ.3,000గా నిర్ణయించారు. జెడ్పీటీసీ సభ్యులుగా పోటీ చేసే ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు డిపాజిట్ రూ.3,000 కాగా, ఇతర అభ్యర్థులకు రూ.6,000గా నిర్ణయించారు.

**ఎన్నికల వ్యయ పరిమితి..** ఎంపీటీసీ అభ్యర్థులకు రూ.4 లక్షలు, జెడ్పీటీసీ అభ్యర్థులకు రూ.8 లక్షలుగా నిర్ణయించినట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన రిజర్వేషన్లు, ఇతర వివరాలను సంబంధిత అధికారులు వెల్లడించనున్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా తెలిపారు.

**నామినేషన్ కేంద్రాల్లో ఘటనలపై కలెక్టర్ల నుంచి నివేదికలు -- తగిన చర్యలకు ఆదేశాలు..**నామినేషన్ కేంద్రాల్లో శాంతిభద్రతల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి నామినేషన్ కేంద్రాల వద్ద చోటుచేసుకున్న ఘటనలపై సంబంధిత జిల్లా కలెక్టర్ల నుంచి నివేదికలు తెప్పించుకుని, తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లాలోని కొన్ని నామినేషన్ కేంద్రాల వద్ద చిన్నపాటి ఘర్షణలు, హింసాత్మక ఘటనలు చోటుచేసుకోవడంతో మైదుకూరు మునిసిపాలిటి లోని కొన్ని వార్డులలో నామినేషన్ పత్రాలు చినిగిపోయినట్లు జిల్లా కలెక్టర్, కడప నివేదిక సమర్పించారు. ఈ ఘటనలను తీవ్రంగా పరిగణించి, మైదుకూరు మునిసిపాలిటి ఎన్నికలను నిలుపుదల చేసియున్నారు. అలాగే, కడపతో పాటు ఇతర జిల్లాల్లో చోటుచేసుకున్న పరిణామాలపై కూడా సంబంధిత జిల్లా కలెక్టర్ల నుంచి నివేదికలు తెప్పించుకుని, వాటి ఆధారంగా తదుపరి చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఎన్నికల ప్రక్రియ సజావుగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించేందుకు ఈరోజు సాయంత్రం 4 గంటలకు జిల్లా కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు, పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించనున్నట్లు తెలిపారు. నామినేషన్ ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని సంబంధిత అధికారులకు సూచించామన్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ మైలవరపు వెంకట రామకృష్ణ తేజ మాట్లాడుతూ.. ఓటర్ల జాబితా ప్రచురణ, పోలింగ్ కేంద్రాల గుర్తింపు, వాటి వివరాల ప్రచురణ, రిజర్వేషన్ల ఖరారు, గెజిట్ ప్రచురణ వంటి కీలక ప్రక్రియలను పూర్తిచేసినట్లు వెల్లడించారు. రాష్ట్రంలో ఈసారి మొత్తం 28 జిల్లా పరిషత్‌ల పరిధిలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు కమిషనర్ తెలిపారు.

# స్థానిక సంస్థల్లోనూ కూటమికి జై కొట్టండి: సీఎం చంద్రబాబు పిలుపు

- ట్రిపుల్ ఇంజన్ సర్కారుతో అభివృద్ధి మూడు రెట్ల వేగంతో సాగుతుందని హామీ



**అమరావతి,అక్టోబర్ 19 (వార్తాప్రభ) :**సార్వత్రిక ఎన్నికల మాదిరిగానే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ఎన్డీఏ కూటమికి పట్టం కడితే, కేంద్రం, రాష్ట్రం, స్థానిక ప్రభుత్వాల కలయికతో 'ట్రిపుల్ ఇంజన్' వేగంతో అభివృద్ధి పరుగులు పెడుతుందని ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు అన్నారు. ప్రజాస్వామ్య పునాదులను మరింత పటిష్ఠం చేసేలా ఈ ఎన్నికల ఫలితాలు ఉండాలని ఆకాంక్షించారు. సోమవారం అమరావతిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక ఎన్నికలతో క్షేత్రస్థాయిలో నాయకత్వం బలపడుతుందని, అందుకే సమర్థవంతమైన నాయకత్వాన్ని ప్రజలకు అందించాలనే లక్ష్యంతో అభ్యర్థుల ఎంపికలో ఎన్నడూ లేనంత కసరత్తు చేస్తున్నామని వివరించారు. పట్టణ స్థానిక ఎన్నికల్లో మాదిరిగానే గ్రామీణ ఎన్నికల్లోనూ ఇదే స్థాయిలో కసరత్తు చేస్తామన్నారు. 'ఆయారాం గయారాం' సంస్కృతికి స్వస్తి పలుకుతూ, మేయర్లు, మున్సిపల్ ఛైర్‌పర్సన్లను ప్రజలే నేరుగా ఎన్నుకునే విధానాన్ని తీసుకొచ్చామని తెలిపారు. అభ్యర్థుల ఎంపికలో ప్రజాభీష్టానికి ప్రాధాన్యతనిస్తూ, సామాజిక పునరేకీకరణ (సోషల్ రీ-ఇంజనీరింగ్) చేపట్టామని చెప్పారు. ఇందులో భాగంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు 63.6 శాతం స్థానాలు కేటాయించామని, ఒక్క బీసీలకే 35 శాతానికి పైగా సీట్లు ఇచ్చి పెద్దపీట వేశామని వెల్లడించారు. విద్యావంతులు, యువత, మహిళలు, పార్టీకి సేవలందించిన వారికే టికెట్లు ఇచ్చామని, ప్రతి మేయర్ స్థానాన్ని ఒక్కో సామాజిక వర్గానికి కేటాయించామని చంద్రబాబు పేర్కొన్నారు.




# జాతీయ సారస్ మేళా--2026లో రూ.2.74 కోట్ల వ్యాపారం.....

## భారీగా తరలివచ్చిన సందర్శకులు.




**విజయవాడ, అక్టోబర్ 19 (వార్తాప్రభ) :** విజయవాడలోని పున్నమి ఘాట్ వేదికగా అక్టోబర్ 13 నుండి 31 వరకు నిర్వహిస్తున్న "జాతీయ సారస్ మేళా--2026" కు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలకు చెందిన గ్రామీణ మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారుచేసిన ఉత్పత్తులకు మార్కెట్‌లో అనూహ్య ఆదరణ లభిస్తుండటంతో విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. మేళా ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటివరకు మొత్తం 1.13 లక్షల ఉత్పత్తులు అమ్ముడవగా, ఏకంగా రూ.2.74 కోట్ల సంచిత వ్యాపారం నమోదైంది. ముఖ్యంగా అక్టోబర్ 18వ తేదీ ఒక్కరోజే రికార్డు స్థాయిలో 60 వేల మందికి పైగా సందర్శకులు తరలివచ్చారు. ఆ ఒక్కరోజే సుమారు 39,690 ఉత్పత్తులు అమ్ముడై, రూ.1 కోటి మేర అమ్మకాలు జరగడం విశేషం. గ్రామీణ మహిళల్లోని అద్భుతమైన వ్యాపార నైపుణ్యానికి, నాణ్యమైన వారి ఉత్పత్తులకు నగర ప్రజల నుంచి పెరుగుతున్న డిమాండ్‌కు ఈ విక్రయాలు నిదర్శనంగా నిలుస్తున్నాయి. గ్రామీణ జీవనోపాధిని బలోపేతం చేయడంతో పాటు మహిళా పారిశ్రామికవేత్తలకు విస్తృత మార్కెట్ అవకాశాలు కల్పించడంలో జాతీయ సారస్ మేళా కీలక వేదికగా నిలుస్తోందని నిర్వాహకులు తెలిపారు. ఈ ప్రదర్శన అక్టోబర్ 31వ తేదీ వరకు కొనసాగనుంది.

**Chairman Before Motor Accident Claims Tribunal CUM VIIIth Addl District & Sessions Judge at Vijayawada**
**MVOP : 40/2025**

Between :

ఉరిమి నాగలక్ష్మి ---పిటీషనరు

మరియు

డి.పవన్ కుమార్ మరియు ఇతరులు -----రెస్పాండెంట్లు

**R1** : డి.పవన్ కుమార్ S/o జగన్నాధరావు డ్రైవర్ కం ఓనరు ఆఫ్ కారు R/o31-10-18, వి.సత్యనారాయణ సందు మాచవరం, విజయవాడ, ఎన్టీఆర్ జిల్లా

పై నెంబరు పిటీషను, పిటీషనరుకు రోడ్డు ప్రమాదంలో తగిలిన గాయములకు నష్టపరిహారం కోరుతూ దాఖలు చేయగా సదరు 1వ రెస్పాండెంటు అయిన మీ యొక్క హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారి ఎదుట ది.06-11-2026 ఉ॥ 10.30ని॥లకు వాయిదా అయివున్నది. కావున మీరు ప్రత్యేక్షంగా గాని లాయరు గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలను తెలుపుకోవలెను. లేని యెడల పరోక్షంగా తీర్మానింపబడును.

//శ్రీ కోర్టు వారి అనుమతితో//

వాయిదా తేదీ: 06-11-2026

ఇట్లు

**ఏ.ఎస్.ఎస్.రాంప్రసాద్**
**ఐ.మురళీ కృష్ణధర్**
**కె.కనకయ్య**
న్యాయవాదులు
విజయవాడ.
సెల్ : 9246474096



# కాకినాడలో దేవీ శరన్నవరాత్రి వేళ వెల్లివిరిసిన సరికొత్త సాంస్కృతిక శోభ

● వేగా జ్యువెలర్స్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా 'రాగ దండియా ఉత్సవ్ 2.0 ● కాకినాడ చారిత్రక సంస్కృతిని ప్రతిబింబిస్తూ ఘనంగా జరిగిన దాండియా, గర్బా నృత్యాలు ● బిగ్ బాస్ ఫేమ్ ఉదయ్ మాస్టర్ బృందం ప్రత్యేక నృత్య ప్రదర్శనలతో దద్దరిల్లిన స్టేజ్ ● డీజే పాటలు దండియా ఆటల, పంజాబీ ధోల్ వాయిద్యాలతో మార్మోగిన కాకినాడ ● అతిథులకు సాంప్రదాయ హారతి, తిలకంతో ఘన స్వాగతం పలికిన నిర్వాహకులు ● ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన ఫుడ్ స్టాల్స్ ● కాకినాడ నగర సంస్కృతీ సంప్రదాయాలను చాటిచెప్పిన వేగా జ్యువెలర్స్ ● 'రాగ దండియా ఉత్సవ్ 2.0' ● పండుగలు సమాజంలో బంధాలను బలపరుస్తాయన్న వేగా జ్యువెలర్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సుధాకర్ వనమా ● కాకినాడ ప్రజల కోసం ఒక మరపురాని పండుగ అనుభూతిని అందించామన్న ఎండి నవీన్ వనమా ● కార్యక్రమంలో భారీ సంఖ్యలో పాల్గొని దండియా నృత్యాలతో సందడి చేసిన నగర మహిళలు, యువత ● ఉత్సాహంగా వేగా జ్యువెలర్స్ 'రాగ దండియా ఉత్సవ్ 2.0 ● కాకినాడ సంస్కృతీ సంప్రదాయాలతో సరికొత్త ఆవిష్కరణ






**కాకినాడ,అక్టోబర్ 19 (వార్తాప్రభ) :** సంప్రదాయ కళలు, సంస్కృతి, సాహిత్యానికి పురిటిగడ్డ అయిన కాకినాడ నగరంలో శరన్నవరాత్రి వేడుకలు సరికొత్త శోభను సంతరించుకున్నాయి. ప్రముఖ లగ్జరీ ఆభరణాల సంస్థ 'వేగా జ్యువెలర్స్' ఆధ్వర్యంలో నాగమల్లి తోట జంక్షన్ సమీపంలోని ద్వారంపూడి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన 'రాగ దండియా ఉత్సవ్ 2.0' సంప్రదాయాలకు, ఆధునిక వినోదానికి వేదికగా నిలిచింది. కాకినాడ చారిత్రక సాంస్కృతిక మూలాలను గౌరవిస్తూ, పశ్చిమ భారత దండియా, గర్బా నృత్య రీతులను మేళవించి నిర్వహించిన ఈ ఈవెంట్‌లో నగర వాసులు, యువతీ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని సందడి చేశారు. ఉత్సవాలను పలువురు ప్రముఖులు జ్యోతి ప్రజ్వలన చేసి అత్యంత వైభవంగా ప్రారంభించారు.

**వెల్లివిరిసిన సాంస్కృతిక సమ్మేళనం..** కళలకు కాణాచిగా పేరుగాంచిన కాకినాడ నగర సంప్రదాయానికి తగ్గట్టుగా విచ్చేసిన అతిథులకు పూర్ణకుంభంతో సాంప్రదాయ హారతి, తిలకంతో ఘన స్వాగతం పలికారు. బిగ్ బాస్ ఫేమ్ ఉదయ్ మాస్టర్ వారి బృందం ప్రదర్శించిన ప్రత్యేక సాంస్కృతిక నృత్య రూపకాలు కాకినాడ కళాభిమానులను మంత్రముగ్ధులను చేశాయి. ఒకవైపు స్థానిక పండుగ వాతావరణం ఉట్టిపడుతుండగా, మరోవైపు రెండు ప్రత్యేక డీజేల ఆధునిక సంగీతం, సాంప్రదాయ పంజాబీ ధోల్ వాయిద్యాల హోరు నగరానికి సరికొత్త జోష్‌ను పెంచాయి. వేదిక వద్ద ఏర్పాటు చేసిన సంప్రదాయ పోటీలు, రంగురంగుల గాజుల దుకాణాలు, ముఖచిత్రం (ఫేస్ పెయింటింగ్), సెల్ఫీ పాయింట్లు నగర సంస్కృతిని ప్రతిబింబింపజేశాయి. అలాగే కాకినాడ ప్రత్యేక రుచులతో కూడిన ఫుడ్ స్టాల్స్, మాక్‌టైల్ కౌంటర్లు సందర్శకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

**స్థానిక కళలకు ప్రాధాన్యత..** ఈ సందర్భంగా వేగా జ్యువెలర్స్ మేనేజింగ్ డైరెక్టర్ నవీన్ వనమా మాట్లాడుతూ...వేగా జ్యూయలర్స్ కాకినాడలో ఇంత పెద్ద కార్యక్రమం చేయటం మొదటిసారి... "సంస్కృతికి నిలయమైన కాకినాడ నగరంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను స్థానిక సంప్రదాయాల కలయికతో నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. భక్తి, సాంప్రదాయం, ఐక్యతను పెంపొందించేందుకు ఈ వేడుక ఒక చక్కని మార్గంగా నిలిచిందని పేర్కొన్నారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సుధాకర్ వనమా మాట్లాడుతూ కాకినాడ ప్రజలు, ముఖ్యంగా మహిళలు, యువత చూపిన ఉత్సాహం నగర కళాభిమానానికి నిదర్శనమని కొనియాడారు. 1989 నుండి భారతీయ హస్తకళల వారసత్వాన్ని, స్వచ్ఛతను కాపాడుతూ వస్తున్న వేగా జ్యువెలర్స్, కాకినాడ నగర సంస్కృతిని మరింత ఉన్నతంగా చాటిచెప్పేందుకు ఈ ఉత్సవాన్ని ఒక వేదికగా మలచిందని యాజమాన్యం స్పష్టం చేసింది.

## మళ్ళీ రాజకీయాల్లోయాక్టీవ్ అయిన అంకెం లక్ష్మీ శ్రీనివాస్



**పెడన,అక్టోబర్ 19 (వార్తాప్రభ) :** అంకెం లక్ష్మీ శ్రీనివాస్ మళ్ళీ క్రియాశీల రాజకీయాల్లోకి వచ్చారు. గతంలో శాసనసభ్యునిగా పోటీ చేసి ఓటమి చెందిన ఆయన వ్యక్తిగత కారణాలవల్ల కొన్ని రోజులు సైలెంట్ గా ఉండవలసి వచ్చింది. అప్పుడు కూడా నియోజకవర్గంకు దూరంగా ఉన్నా జనసేన అధినేతకు మాత్రం దగ్గరగానే ఉన్నారు. అవసరం వచ్చినప్పుడు పవన్ కళ్యాణ్ లక్ష్మి శ్రీనివాస్ ను పిలిపించుకుని మాట్లాడుతూనే ఉన్నారు. ఇందులో భాగంగానే ప్రస్తుతం నియోజకవర్గంలో ఆయన సమన్వయకర్తగా నియమించబడ్డారు. అభ్యర్థుల ఎంపికలో ఆయన తలమునలై ఉన్నారు. ఇలా ఉండగా జనసేన అభ్యర్థిగా బళ్ల జోష్నారాణి అని ముందుగా అనుకున్నప్పటికీ ఆ తర్వాత జరిగిన పరిణామాలలో మాజీ కౌన్సిలర్ మట్ట శివ పావనిని హైకమాండ్ అభ్యర్థిగా ప్రకటించింది. అనేకమంది కూటమి నాయకులు ఈ పరిణామంతో కంగుతిన్నారు. వెంటనే అలర్ట్ అయిన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ నియోజకవర్గ జనసేన సమన్వయకర్త అంకెం లక్ష్మీ శ్రీనివాస్ పావులు కలిపారు. తిరిగి మళ్లీ జ్యోత్స్నారాణి కి టికెట్ వచ్చే విధంగా కృషిచేసి సఫలీకృతులయ్యారు.

## విస్సన్నపేట మండల జడ్పీటీసి టిడిపి అభ్యర్థినిగా మట్టా సుజాత



**విస్సన్నపేట,అక్టోబర్ 19 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో విశేష రాజకీయ అనుభవం కలిగిన సీనియర్ బీసీ నాయకులు మట్టా వేణు వేణుగోపాలరావు సతీమణి మట్టా సుజాతకు విస్సన్నపేట మండల జడ్పీటిసి అభ్యర్థినిగా తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేసే అవకాశం నూటికి నూరు శాతం ఉన్నట్లు సర్వ త్రా విన్పిస్తుంది.

## వేద పండితులు నిర్ణయించిన బ్రహ్మా ముహూర్తంలో టిడిపి పూజా కార్యక్రమాలు



**విస్సన్నపేట,అక్టోబర్ 19 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని తెల్లదేవరపల్లి గ్రామంలో కూటమి పార్టీల సారథ్యంలో ఎంపీపీ, ఎంపీటీసీ, జడ్పీటిసి సభ్యుల గెలుపే లక్ష్యంగా వేద పండితులు నిర్ణయించిన బ్రహ్మ ముహూర్తంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి మండల టిడిపి అధ్యక్షులు రాయల సుబ్బారావు తిరువూరు నియోజకవర్గ టిడిపి యూత్ నాయకులు వల్లభనేని గిరిబాబు సంయుక్త సారథ్యంలో ఇంటింటా ప్రచార కార్యక్రమం ప్రారంభించారు.

## ఎమ్మెల్యే కులికిపూడి శ్రీనివాసరావు చేసిన అభివృద్ధిని చూడండి.. నాకు మీ ఓటుతో ఆశీర్వదించండి: శ్రావణి



**తిరువూరు,అక్టోబర్ 19 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా తిరువూరు మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా డాక్టర్ జయ కృష్ణ హాస్పిటల్ అధినేత డాక్టర్ పెనుమెల్లి నాగేశ్వరరావు సతీమణి శ్రావణి ప్రజాక్షేత్రంలోకి వచ్చారు. ఎమ్మెల్యే కులికిపూడి శ్రీనివాసరావు నాయకత్వంలో ప్రజలను కలుస్తూ, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో తనకు మద్దతు తెలపాలని కోరుతున్నారు. ఈ సందర్భంగా శ్రావణి మాట్లాడుతూ.. "తిరువూరు ఎమ్మెల్యే కులికిపూడి శ్రీనివాసరావు గారు చేసిన అభివృద్ధిని చూడండి.. బీసీల హక్కులు, ఆత్మగౌరవం కోసం ఆయన చేసిన కృషిని గుర్తించండి. బీసీలకు రాజకీయంగా ప్రాధాన్యత కల్పించాలనే లక్ష్యంతో తిరువూరు మున్సిపల్ చైర్మన్ పదవిని బీసీలకు కేటాయించే విషయంలో ఆయన చేసిన కృషి అభినందనీయం. ఆయన ఆశీస్సులతో, మీ ముందుకు వచ్చిన నాకు మీ అమూల్యమైన ఓటుతో మద్దతు తెలపండి" అని విజ్ఞప్తి చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల ప్రజలంతా ఐక్యంగా ముందుకు సాగుతూ సామాజిక ఐక్యతను చాటాలని ఆమె పిలుపునిచ్చారు. తిరువూరు పట్టణ అభివృద్ధికి ప్రజల సహకారం ఎంతో అవసరమని పేర్కొంటూ, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో తనకు మద్దతు ఇచ్చి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు."ఎమ్మెల్యే గారు చేసిన అభివృద్ధిని గుర్తించండి.. బీసీల అభ్యున్నతికి తోడ్పడండి.. మీ ఆశీర్వాదమే నా బలం" అంటూ శ్రావణి ప్రజలను ఉద్దేశించి తన అభిప్రాయాలను వెల్లడించారు.

## గన్నవరం విమానాశ్రయంలో వైఎస్ జగన్‌ను కలిసిన కోడేబోయిన బాబి



**హనుమాన్ జంక్షన్,అక్టోబర్ 19 (వార్తాప్రభ) :** గన్నవరం విమానాశ్రయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కృష్ణా జిల్లా వైఎస్సార్–సీపీ ఉపాధ్యక్షులు కోడేబోయిన బాబి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తన జన్మదినం గురించి జగన్‌కు తెలియజేశారు. దీంతో వైఎస్ జగన్ ముందస్తుగా కోడేబోయిన బాబికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ఆత్మీయ పలకరింపు, శుభాకాంక్షలతో బాబి ఆనందం వ్యక్తం చేశారు.

## మహిషాసురమర్దిని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ కనకదుర్గమ్మ తల్లి



**ఆగిరిపల్లి,అక్టోబర్ 19 (వార్తాప్రభ) :** స్థానిక వరాహ పుష్కరిణి సమీపంలో, నవరాత్రులు పురస్కరించుకుని,9 వ రోజు శ్రీ కనకదుర్గమ్మ తల్లి మహిషాసురమర్దిని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. లలిత సహస్రనామము, కుంకమర్చన, చండీ హోమము, సాయంత్రము కుంకుమార్చన బలిహరణ వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారి దివ్యదర్శనంతో ఆలయ ప్రాంగణం భక్తి శ్రద్ధలతో సందడిగా మారింది. పెద్ద సంఖ్యలో అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి సిహెచ్ సాయి పర్యవేక్షణలో,ఆలయ ప్రధాన అర్చకులు దేవులపల్లి శ్రీనివాసు మాట్లాడుతూ,మహిషాసురమర్దిని అవతారం దుర్గాదేవి శక్తి, ధైర్యం, ధర్మ పరిరక్షణకు ప్రతీకగా నిలుస్తుందని, మహిషాసురుడు అనే రాక్షసుడి ఆగడాలను అంతమొందించి, లోకాలకు శాంతిని ప్రసాదించేందుకు అమ్మవారు ఈ మహిమాన్వితమైన అవతారాన్ని అన్నారు. మహిషాసురమర్దిని దుష్టశిక్షణ –– శిష్టరక్షణ: దుష్టశక్తులను సంహరించి, సజ్జనులను రక్షించే శక్తికి అమ్మవారు ప్రతీక. అధర్మంపై మహిషాసురుడిని సంహరించడం ద్వారా ధర్మం ఎప్పటికీ విజయం సాధిస్తుందని తెలిపారు. అమ్మవారి చేతుల్లోని త్రిశూలం, ఖడ్గం తదితర ఆయుధాలు దుష్టశక్తుల నిర్మూలనకు సంకేతాలు అని, భక్తులకు ధైర్యాన్ని, మనోబలాన్ని ప్రసాదించే జగన్మాతగా అమ్మవారు పూజలందుకుంటారనీ, భక్తుల అమ్మవారిని భక్తిశ్రద్ధలతో ఆరాధిస్తే సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం.చండీ హోమంలో నీలం ఆంజనేయులు, మాధవి దంపతులు, నంజం రామకృష్ణ , శ్రీలక్ష్మి దంపతులు, వీరమాచనేని ఉమామహేశ్వరరావు, నాగమణి దంపతులు, పామర్తి దుర్గాప్రసాద్, శిరీష దంపతులు, మల్లవల్లి రవి, లక్ష్మీ దంపతులు పాల్గొన్నారు. ఆలయ అర్చకులు దేవులపల్లి శ్రీనివాసమూర్తి, గంగాధర శాస్త్రి ల ఆధ్వర్యంలో చండీ హోమం జరిగింది.

# యాదవుల వీరత్వానికి అక్షర రూపం 'యాదవ వీర భారతం'

● గుంటూరులో ఘనంగా 'కాటమరాజు చరిత్ర' గ్రంథావిష్కరణ మహోత్సవం





**గుంటూరు,అక్టోబర్ 19 (వార్తాప్రభ) :** యాదవ జాతి వీరత్వం, త్యాగనిరతి, ఆత్మగౌరవం, పూర్వీకుల చారిత్రక వారసత్వాన్ని భావితరాలకు అందించే లక్ష్యంతో రచించిన 'యాదవ వీర భారతం – – కాటమరాజు చరిత్ర' గ్రంథావిష్కరణ మహోత్సవం "ఆదివారం" గుంటూరు నగరంలోని బ్రాడీపేట లో ఉన్న యూటీఎఫ్ హాలులో ఘనంగా నిర్వహించారు. గ్రంథకర్త, హైకోర్టు న్యాయవాది వై.ఎస్. యాదవ్ రచించిన ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమానికి 'అభినవ మండల్' ఆధ్వర్యంలో ప్రముఖ సామాజికవేత్త డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. యాదవ సంఘాల ప్రతినిధులు, సాహితీవేత్తలు, చరిత్ర పరిశోధకులు, న్యాయవాదులు, భక్తులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

**పూర్వీకుల వీరగాథలకు అక్షర రూపం..** యాదవ వంశానికి చెందిన పాలేటి గంగమ్మ ఆలయ పూజారుల ప్రత్యేక ప్రార్థనలతో కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం ప్రముఖుల సమక్షంలో గ్రంథావిష్కరణ నిర్వహించారు. ఎనిమిది వందల ఏళ్ల నాటి యాదవుల వీరగాథలు, కాటమరాజు చరిత్ర, పూర్వీకుల పోరాట స్ఫూర్తిని మరోసారి స్మరించుకునేలా ఈ కార్యక్రమం సాగింది. ఈ సందర్భంగా సభాధ్యక్షులు డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, 'యాదవ వీర భారతం' కేవలం ఒక పుస్తకం మాత్రమే కాదని, తరతరాలుగా జానపదుల గుండెల్లో, సంప్రదాయ వాయిద్యాల నాదాల్లో నిలిచిన పూర్వీకుల వీరగాథలకు అక్షర రూపమని పేర్కొన్నారు. గ్రంథ రచయిత వై.ఎస్. యాదవ్ తన తండ్రి స్వర్గీయ యామనబోయిన మునిరాజు యాదవ్ అసంపూర్ణ స్వప్నాన్ని సాకారం చేస్తూ, యాదవ జాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా ఈ గ్రంథాన్ని రూపొందించడం అభినందనీయమన్నారు. మార్కాపురం జిల్లాకు 'కాటమరాజు జిల్లా'గా నామకరణం చేయాలనే ఆకాంక్షకు ఈ గ్రంథం నాంది పలకాలని అభిలషించారు.

**యాదవుల చరిత్రను భావితరాలకు అందించాలి..** బీజేపీ రాష్ట్ర మాజీ కార్యదర్శి మాగంటి సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ, ధర్మ పరిరక్షణ, గోసంరక్షణ కోసం పూర్వీకులు సాగించిన పోరాటాలను గుర్తుచేసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఎర్రగడ్డపాటి రణక్షేత్రంలో పాలేటి గంగమ్మ తల్లి సాక్షిగా తొలిసారిగా ఆవిష్కరించిన ఈ పవిత్ర గ్రంథాన్ని ప్రధాన నగరాల్లోనూ ఆవిష్కరించాలన్న ఆత్మీయుల ఆకాంక్ష మేరకు గుంటూరులో కార్యక్రమం నిర్వహించడం సంతోషకరమన్నారు. ఇది మన మూలాలను స్మరించుకుంటూ పూర్వీకులకు అర్పిస్తున్న గౌరవమని పేర్కొన్నారు. యాదవ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు దాసరి శివకుమార్ యాదవ్ మాట్లాడుతూ, మార్కాపురం ప్రాంతంలో కాటమరాజు సాగించిన పోరాటం చారిత్రక ప్రాధాన్యం కలిగినదని తెలిపారు. ఆ ప్రాంతానికి 'కాటమరాజు జిల్లా'గా పేరు పెట్టాలనేది స్థానికుల చిరకాల ఆకాంక్ష అని పేర్కొన్నారు. ఈ పుస్తకం చారిత్రక అంశాలను ప్రజలకు చేరువ చేయడంలో కీలక పాత్ర పోషిస్తుందని, మన చరిత్రను మనం గౌరవించుకున్నప్పుడే భావితరాలకు మన వారసత్వాన్ని సమర్థంగా అందించగలమని అభిప్రాయపడ్డారు.

**తండ్రి ఆశయ సాధనకు గ్రంథ రచన..** గ్రంథకర్త, హైకోర్టు న్యాయవాది వై.ఎస్. యాదవ్ మాట్లాడుతూ, యాదవుల వీరత్వం, త్యాగాలను అక్షరబద్ధం చేసి భావితరాలకు వాస్తవ చరిత్రను అందించాలన్న డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు ఆకాంక్ష తనకు స్ఫూర్తినిచ్చిందన్నారు. తన తండ్రి స్వర్గీయ యామనబోయిన మునిరాజు యాదవ్ అసంపూర్ణ స్వప్నానికి ఈ గ్రంథం ద్వారా ప్రాణప్రతిష్ఠ చేసినట్లు పేర్కొన్నారు. ఆచార్య తంగిరాల వెంకట సుబ్బారావు సేకరించిన అరుదైన తాళపత్ర ఆధారాలు, చారిత్రక అంశాలను పరిశీలిస్తూ విస్తృత పరిశోధనతో ఈ పుస్తకాన్ని రూపొందించినట్లు వివరించారు. యాదవుల చరిత్ర, పూర్వీకుల పోరాటాలు, వారి త్యాగాల విశేషాలను ప్రజలకు చేరువ చేయడమే తన ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఈ గ్రంథం అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, నోషన్ ప్రెస్ వంటి ఆన్‌లైన్ వేదికల్లో అందుబాటులో ఉందని రచయిత వెల్లడించారు. పుస్తకాన్ని పొందాలనుకునేవారు 8374096999 నంబరుకు సంప్రదిస్తే కొరియర్ ద్వారా పంపే సదుపాయం ఉందని తెలిపారు.

**ప్రముఖుల హాజరు..** ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది భారతాల మల్లికార్జునరావు యాదవ్, ప్రముఖ న్యాయవాది తోట శివరాం యాదవ్, ఆవుల మురళీకృష్ణ యాదవ్, డాక్టర్ నల్ల మేకల శివరామకృష్ణ, వి.వి శ్రీనివాసరావు, కాటమరాజు ఆలయ ప్రధాన పూజారులు, పాలేటి గంగమ్మ ఆలయ కైంకర్యదారులు, కాటమరాజు చరిత్ర పరిశోధకులు, యాదవ సంఘాల ప్రతినిధులు, సాహితీవేత్తలు, గీర్వాణ పరిశోధకులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. యాదవ జాతి చారిత్రక వారసత్వాన్ని పునఃస్మరించుకుంటూ, పూర్వీకుల వీరత్వాన్ని భావితరాలకు అందించాలనే సంకల్పాన్ని ఈ గ్రంథావిష్కరణ మహోత్సవం చాటిచెప్పింది.

## శరన్నవరాత్రుల ఉత్సవాలలో మహిషాసుర మర్దిని గా పుట్రేల శ్రీ మారెమ్మ తల్లి అమ్మవారు





**విస్సన్నపేట,అక్టోబర్ 19 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని పుట్రెల శ్రీ మారెమ్మ తల్లి అమ్మవారు శరన్నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా మహిషాసురమర్దిని రూపంలో అమ్మవారు సాక్షాత్కరించారని ఆలయ చైర్మన్ తెర్ల శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి అధ్యక్షులు అరిగే శ్రీనివాసరావు, గాదే రమేష్, నెక్కలపు సాంబశివరావు, ఆలయ ఈవో విడి డి ప్రసాద్ ఆలయ పూజారులు పాల్గొన్నారు. దేవాలయ అభివృద్ధి కొరకు స్థానిక గ్రామ ప్రముఖులు నల్లగుండ్ల వెంకటరెడ్డి 1,01, 116 రూపాయలు అమ్మవారికి ఇత్తడి తాపడం చేయించేందుకు చెక్కు రూపంలో అందించారు అన్నారు. తమ కుమార్తె సృజన అల్లుడు గౌరీ శంకర్ రెడ్డి మనవడు హర్విన్ రెడ్డి ల ప్రోత్సాహంతో ఇచ్చినట్లు వెంకటరెడ్డి చెప్పారు.ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు ప్రసాద్ మాజీ ఎంపిటిసి నల్లగుండ్ల అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి విరాళం ఇచ్చిన కుటుంబానికి ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో తులతూగాలని సదా సర్వకాల సర్వవసులలో అమ్మవారు ఆశీస్సులు వారి కుటుంబానికి ఉండాలని కోరటం జరిగింది అన్నారు. అమ్మవారి సన్నిధిలో గోత్రనామ ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు ఇవ్వటం జరిగింది అని తెలియజేశారు.

## వైసిపి మండల సర్వసభ్య సమావేశం కార్యక్రమానికి హాజరైన వైసీపీ పెద్దలు





**విస్సన్నపేట,అక్టోబర్ 19 (వార్తాప్రభ) :** స్థానిక మండల ప్రజా పరిషత్ జడ్పిటిసి ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా ఏర్పాటుచేసిన మండల వైసీపీ సర్వసభ్య సమావేశంలో వైసిపి పెద్దలు పాల్గొన్నారు. తిరువూరు నియోజకవర్గ ఇన్చార్జి నల్లగట్ల స్వామి దాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మద్దిరెడ్డి సూర్యనారాయణ రెడ్డి, విస్సన్నపేట మండల వైసీపీ పార్టీ అధ్యక్షులు ఓలేటి దుర్గారావు, మాజీ ఎంపీపీ గద్దల మల్లయ్య, పట్టణ పార్టీ అధ్యక్షులు ఎన్ వి కుటుంబరావు, గ్యాస్ డీలర్ నెక్కలపు సుబ్బారావు జిల్లా నాయకులు శిరసాని ప్రకాష్, పి లక్ష్మయ్య ఎం జయరాజు జయకర్ లాలయ్య దామోదర రెడ్డి, కోప్పూరి తిరుపతిరావు, మాజీ గ్రామ సర్పంచ్లు ఎంపీటీసీలు వాటి మెంబర్లు నియోజకవర్గ మండల గ్రామ సాయి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విశాఖ 'సెలెస్ట్'లో కోలాహలంగా దసరా సంబరాలు





**విశాఖపట్నం,అక్టోబర్ 19 (వార్తాప్రభ) :** విశాఖపట్నం నగరంలోని అతిపెద్ద కాలనీల్లో ఒకటైన గాజువాక 'సెలెస్ట్'లో గత వారం రోజులుగా దసరా సంబరాలు కోలాహలంగా జరుగుతున్నాయి. ప్రధానంగా నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు బాలగోపాలాన్ని అలరిస్తున్నాయి. పలు రాష్ట్రాల విభిన్న సంస్కృతులు, సంప్రదాయాలకు అద్దం పట్టేలా నిర్వహిస్తున్న కళారూపాల ప్రదర్శనలో సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజు చలపతిరావు కుమార్తె, హెచ్‌పీసీఎల్ ఉద్యోగి వేదుల రాఘవేంద్ర సతీమణి, ట్రాన్స్‌కో ఉద్యోగిని శ్రీమతి వేదుల లలితా జ్యోతి మనవరాలు చి. కృత్తిక, నీటి పొదుపుపై నృత్యరూపకాన్ని ప్రదర్శించిన చి. వేదుల కార్తికేయ తమ కళానైపుణ్యాలతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.

## విస్సన్నపేట మండల ప్రజా పరిషత్ ఎన్నికలలో రెబల్స్ పోటీ?



**విస్సన్నపేట,అక్టోబర్ 19 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో ఎంపీటీసీ, జెడ్పీటిసి స్థానాలకు రెబల్స్ పోటీలో ఉండే అవకాశం ఉంటుందని విశ్వాసినియవర్గాల సమాచారం అందుతుంది. ఈ ప్రక్రియ వలన ప్రధాన పార్టీల ఓటు బ్యాంకుకు గండి పడే అవకాశం ఉంటుందని స్వపక్షంలో విపక్షం వలే అడుగులు వేసే వారితో ముందస్తుగా గ్రహించి చర్చలు జరిపి కథలను సుఖాంతం చేసుకోకపోతే బొమ్మ బొరుసు అయ్యే పరిస్థితి ఉంటుందని కొసమెరుపుగా చెప్పుకోవచ్చు.

# డంపింగ్ యార్డు ఎత్తివేత జేఏసి గొంతుకగా నిలబడండి.

**-ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారికి సమర్పించిన వినతిపత్రంలో విజ్ఞప్తి చేసిన జవహర్ నగర్ డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాటకమిటి(జేఏసి)-సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే.**



**జవహర్ నగర్, అక్టోబర్ 19(వార్తా ప్రభ)**జవహర్ నగర్ లోని రాంకీ చెత్త డంపింగ్ యార్డును శాశ్వతంగా ఎత్తివేయాలని విజ్ఞప్తి చేస్తూ జవహర్ నగర్ డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఇసియల్, సైనిక్ పురి, పార్టీ కార్యాలయంలో 19-10-2026, సోమవారం రోజున ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి గారికి వినతిపత్రాన్ని సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా జేఏసి నేతలు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గారికి డంపింగ్ యార్డు వలన ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు.గత 20 సంవత్సరాలుగా జవహర్ నగర్ రాంకీ డంపింగ్ యార్డు వలన చుట్టూ సుమారు 20 కిలో మీటర్ల పరిధిలో గల కాప్రా, యాప్రాల్, దమ్మాయిగూడ, చెర్లపల్లి, నాగారం, ఘట్ కేసర్, కీసర తదితర ప్రాంతాల్లోని ప్రజలకు ప్రత్యక్షంగా 10 లక్షల మంది, పరోక్షంగా 30 లక్షలమంది ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలియజేశారు. ప్రతిరోజు డంపింగ్ యార్డు నుండి వెదజల్లుతున్న దుర్గంధం, పొగ, కలుషితమైన భూగర్భ జలాలతో ప్రజలు దీర్ఘకాలిక శ్వాసకోశ, చర్మ వ్యాధులు, క్యాన్సర్, కిడ్నీ వంటి వ్యాధుల బారిన పడి, ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని జీవిస్తున్నారని పేర్కొన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ఒకకోటి యాభై లక్షలమంది ప్రజలు ఒకరోజు విసర్జించే 10వేల టన్నుల చెత్తను జవహర్ నగర్ లో డంప్ చేయడం వలన వారంలో కనీసం ఇద్దరు లేదా ముగ్గురు చొప్పున అకాల మరణాలకు గురౌతున్నారని గుర్తుచేశారు. ఒకవిధంగా రాంకీ సంస్థ ప్రభావిత ప్రాంతాల ప్రజల జీవించే హక్కును కాలరాస్తున్నదని ఎత్తిచూపారు. కార్మికనగర్, అహ్మద్ గూడ, శాంతినగర్, గబ్బిలాలపేట, ఈస్ట్ నందమూరి నగర్, అంబేద్కర్ నగర్ లాంటి జవహర్ నగర్ జీహెచ్ఎంసీ పరిధిలో ఉన్న100 కాలనీల్లో చిన్నపిల్లలు, వృద్ధులు ఇళ్లలో ఉండలేని దారుణమైన పరిస్థితులు నెలకొన్నాయని వివరించారు.అందువల్ల ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ డంపింగ్ యార్డును శాస్త్రయమైన పద్ధతిలో శాశ్వతంగా మూసివేసి, బయో-మైనింగ్ ద్వారా శుభ్రపరచాలని, బాధిత ప్రాంతాల ప్రజలకు యుద్ధ ప్రాతిపదికన స్వచ్ఛమైన తాగునీరు, వైద్య సదుపాయం కల్పించేలా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్ళి, డంపింగ్ యార్డు ఎత్తివేత జేఏసి గొంతుకగా నిలబడాలని కోరడం జరిగిందని వెల్లడించారు. దీనికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని, ఉప్పల్ నియోజకవర్గ ప్రజలపై కూడ డంపింగ్ యార్డు ప్రభావం తీవ్రంగా ఉందని తెలియజేశారు. ఈపై కార్యక్రమంలో జేఏసి చైర్మన్ షేక్ షావలి, కన్వీనర్ ఉమామహేష్, కోశాధికారి పి.శివబాబు సిపిఐ రాష్ట్ర నాయకులు వి.ఎస్.బోసు, మేడ్చల్ ఇంచార్జ్ దామోదర్ రెడ్డి, కె.దర్మేంద్ర, కో కన్వీనర్స్ సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ గడ్డం సదానందం, టిజేఎస్ బద్రగామి అంజినేయులు, బీఎస్పీ బిరు యాకస్వామి, జవహర్ నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ మహ్మద్ పాషామియా, టి.కాలేషా, పిఓడబ్ల్యు(విముక్తి) గడిపే సునీత, టి.ఆర్.వి.ఎస్. మోనార్ దుర్గాప్రసాద్, ఆర్టిఫిషియల్ ఇంగ్లీష్ బోదకులు శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

# హైదరాబాద్

## సుమిత్రానగర్ కనకదుర్గ ఆలయంలో ఘనంగా దుర్గాష్టమి వేడుకలు

**పూర్ణాహుతి కార్యక్రమం పాల్గొన్న నాయినేని చంద్రకాంత్ రావు దంపతులు.**



**కూకట్ పల్లి,అక్టోబర్19(వార్తా ప్రభ):**దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని కూకట్పల్లి సుమిత్రానగర్‌లోని శ్రీ కనకదుర్గ దేవాలయంలో నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. దుర్గాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు, కుంకుమ పూజ, చండీ హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానంద నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాయినేని చంద్రకాంత్ రావు దంపతులు ఆలయానికి విచ్చేసి, కుంకుమ పూజలో పాల్గొన్నారు. అనంతరం చండీ హోమం పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. దుర్గాష్టమి సందర్భంగా ఆలయం భక్తులతో కిటకిటలాడింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమం అనంతరం ఆలయ పాలకమండలి సభ్యులు నాయినేని చంద్రకాంత్ రావు దంపతులను శాలువాతో సత్కరించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ వేడుకలతో ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

## తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, సంస్కృతికి ప్రతీక బతుకమ్మ పండుగ

**- కాంగ్రెస్ సీనియర్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్**





**శేరిలింగంపల్లి,అక్టోబర్ 19 (వార్తాప్రభ):**తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి కాలనీలో సద్దుల బతుకమ్మ వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మారబోయిన అనిల్ కుమార్ యాదవ్ పలు వేడుకల్లో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. పూలను పూజించే ఈ పండుగ ప్రకృతితో మానవ సంబంధాన్ని చాటిచెబుతుందని పేర్కొన్నారు. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో బతుకమ్మ పండుగ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ తెలంగాణ ఆడపడుచులకు, ప్రజలందరికీ బతుకమ్మ, విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## అన్నదానం వంటి సేవా కార్యక్రమాలు సమాజంలో ఐక్యత, సేవా భావాన్ని పెంపొందిస్తాయి.

**-కాంగ్రెస్ పార్టీ నాయకులు మిరియాల ప్రీతమ్**



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 19 (వార్తాప్రభ):**మదినగూడ డివిజన్ పరిధిలోని శాంతినగర్‌లో దుర్గాదేవి అమ్మవారి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మిరియాల ప్రీతమ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదం అందించారు.ఈ సందర్భంగా మిరియాల ప్రీతమ్ మాట్లాడుతూ.. అన్నదానం వంటి సేవా కార్యక్రమాలు సమాజంలో ఐక్యత, సేవాభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులను అభినందించారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జ్వాలా సింగ్, రవి, వంశీ, త్రిలోచన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో ప్రత్యేక పూజలు నిర్వహించిన పీఏసీ చైర్మన్ అరికపూడి గాంధీ



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 19 (వార్తాప్రభ):**దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని మియాపూర్ డివిజన్ పరిధిలోని మియాపూర్, న్యూ కాలనీలలో నిర్వహించిన శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.తాజా మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌తో కలిసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు.ఈ కార్యక్రమంలో నాయకులు మోహన్ ముదిరాజు, మాధవరం గోపాల్, మహేందర్ ముదిరాజు, వెంకటేష్, తిమ్మరాజు, శివ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## దేవీ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి.



**ఎల్బీనగర్/ వార్తా ప్రభ( అక్టోబర్ 19):** హయత్ నగర్: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రేణుక ఎల్లమ్మ యూత్ అసోసియేషన్ మరియు నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో దసరా గుడి వద్ద జరిగిన ఉత్సవాల్లో ఆయన పాల్గొన్నారు.



తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే నవరాత్రులు ప్రజలలో ఆధ్యాత్మికతను, ఐక్యతను పెంపొందిస్తాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో శ్రీధర్ గౌడ్, శ్రీనివాస్, శ్రీకాంత్, అరుణ్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

# అట్టేపల్లి రామ ప్రభు ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు







**శేరిలింగంపల్లి,అక్టోబర్ 19 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మియాపూర్ డివిజన్ పరిధిలో గల ప్రగతి ఎన్‌క్లేవ్, ఎఫ్‌సీఐ కాలనీల్లో బీఆర్ఎస్ నాయకులు అట్టేపల్లి రామప్రభు ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు.మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, ఆటపాటలు,కోలాటాలతో సందడి చేశారు.ఈ సందర్భంగా అట్టేపల్లి రామప్రభు మహిళలకు బతుకమ్మ కానుకలు అందజేశారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను అందరూ ఐకమత్యంతో జరుపుకోవడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు.ఇటువంటి వేడుకలు మహిళల్లో ఐక్యతను పెంపొందించడంతో పాటు తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని చాటిచెబుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో కాలనీల పెద్దలు, మహిళలు, యువత, ఏఆర్‌పీ టీమ్ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

# అమ్మవారి కృపాకటాక్షాలు ప్రజలందరికీ ఉండాలి.

**● ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలి ● దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని వివిధ ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నేత బాలింగ్ గౌతమ్ గౌడ్**





**శేరిలింగంపల్లి,అక్టోబర్ 19 (వార్తాప్రభ):**దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ నాయకుడు బాలింగ్ గౌతమ్ గౌడ్ వివిధ అమ్మవారి ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.తొలుత గంగారంలోని అమ్మవారిని దర్శించుకుని పూజలు సమర్పించారు.ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు.అనంతరం మియాపూర్‌లోని శ్రీ విజయ వినాయక యూత్ అమ్మవారి మండపాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకున్నారు.ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదం అందించే సేవా కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.ఈ సందర్భంగా గౌతమ్ గౌడ్ మాట్లాడుతూ అమ్మవారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని, సమాజంలో సుఖశాంతులు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## చెడుపై మంచి సాధించే విజయమే దసరా పండుగ

**-కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ చాంద్ బాషా**



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 19 (వార్తాప్రభ):**కొండాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీరామ్‌నగర్‌లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి.దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని దుర్గామాత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ చాంద్ పాషా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా చాంద్ పాషా మాట్లాడుతూ.. దసరా పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. పండుగలు ప్రజల మధ్య ఐక్యత, సోదరభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే ఇలాంటి ఆధ్యాత్మిక వేడుకల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మేయర్ జవహర్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు

**దొంత గాని శాంతి కోటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా తోటకూర వజ్రేష్ యాదవ్ జన్మదిన వేడుకలు**





**జవహర్ నగర్, అక్టోబర్ 19(వార్తా ప్రభ):**మాజీ మేయర్ జవహర్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతగాని శాంతి కోటేష్ గౌడ్ ఆధ్వర్యంలోమేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా జవహర్ నగర్ డివిజన్ పార్టీ ఆఫీసులో కేక్ కట్ చేసి ఎంఎంసి పరిశుద్ధ కార్మికులకు బట్టల పంపిణీ చేసారు. సోమవారం బోడుప్పల్‌లోని దేవి కన్వెన్షన్‌లో అంగరంగ వైభవంగా, అట్టహాసంగా జన్మదిన వేడుకలు నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా భారీ గజమాలతో వజ్రేష్ యాదవ్ ని ఘనంగా సత్కరించగా, టపాసుల మోతలు, డీజే డప్పుల సప్పులతో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల నినాదాలు, అభిమానుల కోలాహలం మధ్య జన్మదిన వేడుకలు ఉత్సాహభరితంగా జరిగాయి.తోటకూర వజ్రేష్ యాదవ్ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవిస్తూ, ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాము.ఈ కార్యక్రమం లో చంద్రపురి డివిజన్ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్, మాజీ అధ్యక్షులు బల్లి శ్రీనివాస్, సత్యం వంశరాజ్, మాజీ కార్పొరేటర్లు, గొడుగు వేణు, మనోధర్ రెడ్డి, కృష్ణ గౌడ్, సుబ్రహ్మణ్యం, శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ సెల్ చైర్మన్ గడ్డం శ్రీనివాస్, ఏ బ్లాక్ ఎస్సీ సెల్ అధ్యక్షులు మాట్ల శ్రీనివాస్, జవహర్ నగర్ వైస్ ప్రెసిడెంట్ మాట్ల వినయ్, జనరల్ సెక్రెటరీ ఎర్రగుడ్ల వెంకటేశ్వర్లు, గజ్వేల్ శంకర్, నాయకం భాస్కర్, ఒడుపు రామకృష్ణ, బొబ్బిలి మంజుల, విజయరాయ్, గండి సునీత, నంగునూరి అశోక్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొలిపాక సాయికిరణ్, చింత విజయ, జూలేక సోమేశ్ చారీ, ఆర్ రమణ నాయుడు, బద్దిపూడి జాన్, అంగడి బాలరాజ్, గడ్డం శ్రీనివాస్, అజయ్ కుమార్, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

## భావితరాలకు సంస్కృతి సంప్రదాయాలను తెలియజేయడం అభినందనీయం.

**ముఖ్యఅతిథిగా వేటా ఫౌండర్ హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి... అమెరికాలో ఘనంగా గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు.**





**తొర్రూరు అక్టోబర్ 19 (వార్తాప్రభ):** తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు తెలియజేస్తూ అమెరికాలో సైతం బతుకమ్మ పండుగ సంబరాలు జరపడం అభినందనీయమని వేట ఫౌండర్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. అమెరికాలోని నార్త్ కరోలినా రాష్ట్రం రాలీ నగరంలో గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్ (జిటిఏ) రాలీ చాప్టర్ ఆధ్వర్యంలో అక్టోబర్ 18న నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, వేట ఫౌండర్ అండ్ చైర్మన్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను అమెరికాలోనూ ఘనంగా నిర్వహించడం ఆనందంగా ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. విదేశాల్లో నివసిస్తున్న తెలంగాణ ప్రజలు తమ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ, భావితరాలకు వాటి విశిష్టతను తెలియజేయడం అభినందనీయమని తెలిపారు. ఈ వేడుకల్లో తెలంగాణ మహిళలు, ప్రవాస తెలంగాణవాసులు ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మ పాటలు, ఆటలతో పండుగ సంబరాలను జరుపుకున్నారు. తెలంగాణ ఆడపడుచుల ఐక్యతను, సాంస్కృతిక వైభవాన్ని చాటిచెప్పేలా వేడుకలు సందడిగా సాగాయి.

# సంపాదకీయం

## విజయవాడ మేయర్ పోరు ఏకపక్షమేనా... ?

: విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో రాజకీయ పరిణామాలు అనూహ్యంగా మారుతున్నాయి. మేయర్ స్థానానికి జనసేన పార్టీ నుంచి వంగవీటి రాధాకృష్ణ నామినేషన్ దాఖలు చేశారు. అయితే.. ఆదిలో ఈ వ్యవహారంపై కొంత తర్జన భర్జన కనిపించింది. టీడీపీలోని ఓ వర్గం కూడా ఈ టికెట్‌ను ఆశించినా.. అసలుకే.. మొత్తంగా యూట ర్న్ పరిస్థితి ఏర్పడడం, కీలకమైన స్థానంలో పట్టు నిలుపుకోవాలంటే.. జనసేనను గెలిపించాల్సిన అవసరం ఏర్పడింది. అయితే.. మధ్యలో అనూహ్యంగా మాజీ ఐపీఎస్ ఏబీ వెంకటేశ్వరరావు ఎంట్రీ ఇచ్చారు. ఈ పరిణామంతో తొలి 24 గంటలు రాజకీయంగా అనిశ్చితి ఏర్పడింది. పెద్ద ఎత్తున పోటీ ఉంటుందని కూడా అనుకున్నారు. అయితే.. తాజాగా లెక్కలు మారిపోయాయి. రాధా గెలుపు మరింత ఈజీ అవుతుందన్న సంకేతాలు వస్తున్నాయి. వైసీపీ నుంచి మాజీ మేయర్ రాయన భాగ్యలక్ష్మి నామినేషన్ దాఖలు చేసిన నేపథ్యంలో పోటీ ఉంటుందని అనుకున్నా.. ఇప్పుడు ఈ ప్రభావం కూడాపెద్దగా కనిపించడం లేదు. మేయర్‌గా ఆమె ఉన్నప్పటికీ.. కేవలం కొన్ని ప్రాంతాలకే ఆమె పరిమితం అయ్యారు. దీంతో ఆమె నామినేషన్ వేసినా.. ప్రజల్లో ఊపు కనిపించడం లేదు. భాగ్యలక్ష్మి గెలుపు వ్యక్తిగతంగా కాకుండా.. పూర్తిగా పార్టీపైనే ఆధారపడింది. ఇక, రాధా విషయానికి వస్తే.. రెండు విషయాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. 1) వ్యక్తిగతంగా వంగవీటి రంగా వారసుడిగా ఆయనకు ఉన్న ఇమేజ్ కలిసిరానుంది. పైగా.. విజయవాడలో ఆయన తెలియని వారు లేరు. దీంతో ఆయన గెలుపు ఈజీకానుంది. 2) జనసేన ప్రభావం. విజయవాడలో జనసేన పార్టీ ప్రభావంతోపాటు పవన్ ఇమేజ్ రెండూకూడా రాధాకు వరంగా మారను న్నాయి. దీంతో త్రిముఖ, ద్విముఖ అనే మాటేలేకుండా రాధా గెలుపు ఏకపక్షంగా జరిగినా ఆశ్చర్యం లేదని అంటున్నారు. ఇక, మాజీ ఐపీఎస్ ఏబీవీ విషయానికి వస్తే... ఆయన ముఖ పరిచయం విజయవాడలో కొద్దిమందికే ఉంది. పోనీ.. కమ్యూనిస్టులు ఆయనకు మద్దతు ప్రకటించారని అనుకున్నా.. ఈసీటుపై ఆశలు పెట్టుకున్న చిగురుపాటి బాబూరావు, దోనేపూడి కాశీనాథ్ వంటి సీనియర్ కామ్రెడ్లు అంతర్గతంగా కుమిలిపోతున్నారు. ఇది ఏబీవీకి మైనస్ కానుంది. ఇక, కాంగ్రెస్ పార్టీ సహకరిస్తుందని అనుకున్నా.. ఆ పార్టీ తరఫు విజయవాడలో బలమైన నాయకుడు కానీ.. వాయిస్ కానీ లేకుండా పోయింది. ఇక, కమ్మ ఓటు బ్యాంకు ఉంది కదా! అంటే.. ఎంపీ కేశినేని శివనాథ్ .. జనసేన విషయంలో కీలకంగా మారిపోయారు. దీంతో కమ్మ ఓటు బ్యాంకును ఆయన ప్రభావితం చేసి జనసేనవైపు మళ్లించే అవకాశం ఉందని తెలుస్తోంది. మొత్తంగా విజయవాడలో ఏకపక్ష పోటీ.. విజయమేనని అంటున్నారు.

## 45వ డివిజన్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి పిళ్ళా కళ్యాణి డివిజన్ పర్యటన,



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 19 :(వార్త ప్రభ ప్రతినిధి)** స్థానిక 45వ డివిజన్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి పిళ్ళా కళ్యాణి, డివిజన్ పర్యటనలో భాగంగా సోమవారం బ్రహ్మంగారిమఠం, మొదటి వాటర్ ట్యాంకు, రెండో వాటర్ ట్యాంకు, ఈద్గా మహల్ ఏరియాలో పర్యటించడం జరిగిందని కార్పొరేటర్ అభ్యర్థిని పిళ్ళా కళ్యాణి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత కార్పొరేషన్ ఎన్నికల్లో వైయస్సార్సీపి నుండి పోటీ చేసి గెలుపొంది కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పార్టీ మారి డివిజన్ అభివృద్ధి గురించి పట్టించుకోలేదని, దానివల్లే డివిజన్ అస్తవ్యస్తంగా తయారైందని తెలిపారు, జరగబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో 45వ డివిజన్ నుంచి తనను గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆమె తెలిపారు, ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు పిళ్ళా సూరిబాబు (జగ్గు), నాయకులు అయితే కిషోర్, సీరం వెంకటరావు,పిళ్ళా దుర్గారావు, తొత్తడి వరలక్ష్మి, చొక్కార రమణ. ఆర్ శీను, అమర్నాథ్, కండుపోతు గురువులు, దాసిన ఏసు, దుక్కా హరి భాస్కర్, షేక్ నాగూర్, కుశీచశీ ఏసు. చిచ్చా. తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## 43వ డివిజన్‌లో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 19 :(వార్త ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరపాలక సంస్థ ఎన్నికల్లో 43వ డివిజన్ వైఎస్సార్‌సీపీ కార్పొరేటర్ అభ్యర్థిని కర్నాటి రమాదేవిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని దుర్గ గుడి పాలక మండలి మాజీ చైర్మన్ కర్నాటి రాంబాబు కోరారు. డివిజన్‌లోని షరీఫ్ వీధి, కాశీపతి వీధి, సిండికేట్ బ్యాంక్ కాలనీ, వీఎంసీ కాలనీ, దీనదయాల్ నగర్, బైనప్పరావు సొసైటీ, వెంకట సుబ్బయ్య వీధి, బాపయ్య వీధి తదితర ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించినట్లు తెలిపారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరిస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా కర్నాటి రమాదేవి మాట్లాడుతూ.. అభ్యర్థిని గా అవకాశం కల్పించిన పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. డివిజన్‌లోని ప్రతి సందులో పర్యటిస్తూ ప్రజా సమస్యలను తెలుసుకుంటున్నామని, పారిశుద్ధ్యం, కాలువలు, వీధిలైట్లు, విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. నిత్యావసర సరుకుల ధరల పెరుగుదల వంటి ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ, వాటిని కౌన్సిల్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి పోరాడతామన్నారు. స్థానికంగా పుట్టి పెరిగిన తమకు ప్రజలు అండగా నిలిచి రమాదేవిని గెలిపించాలని కర్నాటి రాంబాబు విజ్ఞప్తి చేశారు.

## శ్రీ సర్వ సిద్ది దేవి రూపంలో దర్శనమిచ్చిన శ్రీ దేవి కరుమారి అమ్మన్ వారు







**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 19 :(వార్త ప్రభ ప్రతినిధి)** దసరా మహోత్సవాల్లో భాగంగా సందర్భంగా తొమ్మిదో రోజు సోమవారం శ్రీ దేవి కరుమారి అమ్మ వారు శ్రీ సర్వ సిద్ధి దేవి రూపం లో దర్శనం ఇచ్చారు. శ్రీ దేవి కరుమారి అమ్మన్ శక్తి పీఠంలో అమ్మవారి సన్నిధిలో హోమాలు నిర్వహించారు. శ్రీ దసరా శరన్నవరాత్రి మహోత్సవం-2026 లో భాగంగా మిల్క్ ప్యాక్టరీ సమేపంలో సీ వీ ఆర్ ప్లై ఓవర్ బ్రిడ్జి పక్కన ఉన్న శ్రీ దేవీ కరుమారి అమ్మన్ శక్తి పీఠంలో దసరా వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. తొమ్మిదో రోజు సోమవారం శ్రీ దేవి కరుమారి అమ్మ వారుశ్రీ సర్వ సిద్ధి దేవి రూపం లో దర్శనం ఇచ్చారు. అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక హోమం నిర్వహించారు. అలాగే అమ్మవారి సన్నిధిలో యేమినేని వెంకట నాగేంధర్ దివ్య శృతి దంపతుల కుమారుడు యేమినేని రాజ్ హవీష్(4) పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఆ బాలునికి భక్తులు ఆశీర్వాదములతో శుభాకాంక్షలు తెలిపారు. అమ్మవారి సన్నిధిలో వేలాది మంది భక్తులు ప్రత్యేక పూజలతో పాటుగా సాముహిక కుంకుమార్చన చేశారు. అలాగే భక్తులు అమ్మవారికీ భక్తి శ్రద్దలతో సారె సమర్పించారు. పీఠదిపతి శ్రీశ్రీశ్రీ కరుణానందనాథ స్వామి ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ వేడుకల్లో వేలాది మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ జరిగింది. అమ్మవారి సన్నిధి లోని కళా వేదికపై చిన్నారులతో నిర్వహించిన సంప్రదాయ నృత్యం భక్తులను ఆకట్టుకొన్నాయి. నట్యా చార్యులకు పీఠం అధిపతి శ్రీశ్రీశ్రీ కరుణానంద నాథ్ ఘనంగా సత్కారం చేశారు. సంప్రదాయం నృత్యాలు చేసిన చిన్నారుల ప్రత్యేక బహుమతులు అందించారు. సోమ వారం రాత్రి జరిగిన అమ్మవారి ఉత్సవ మూర్తి ఊరేగింపు లో వందలాది మహిళా భక్తులు పాల్గొన్నారు. ఈ ఊరేగింపు లో పలువురికి పునకాలు వచ్చాయి. ముగ్గురు మహిళలకు ఇద్దరు యువకులకు పునకాలు వచ్చి అమ్మవారి ఊరేగింపు డప్పులు మోతకు అనుగుణంగా వూగిపోయారు. వారిని శాంతింప చేయడానికి నిర్వాహకుల తలప్రాణం తోకకొచ్చింది. అమ్మవారికీ ప్రత్యేక హారతులు ఇచ్చాక పూజా కార్యక్రమం ముగిసింది.

## వైఎస్సార్‌సీపీ విజయవాడ మేయర్ అభ్యర్థి రాయన భాగ్యలక్ష్మికి 'బి-ఫారం' అందజేసిన మాజీ మంత్రి వెలంపల్లి



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 19 :(వార్త ప్రభ ప్రతినిధి)** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయవాడ నగర మేయర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రాయన భాగ్యలక్ష్మికి పార్టీ అధికారిక 'బి-ఫారం'ను మాజీ మంత్రి, విజయవాడ పశ్చిమ వైఎస్సార్‌సీపీ ఇన్‌ఛార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు అందజేశారు. స్థానిక బ్రాహ్మణ వీధిలోని విజయవాడ పశ్చిమ నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ మేయర్ అభ్యర్థి రాయన భాగ్యలక్ష్మిని, అలాగే విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 31 నుంచి 58వ డివిజన్ల వైఎస్సార్‌సీపీ అభ్యర్థులందరినీ భారీ మెజారిటీతో గెలిపించాలని విజయవాడ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పార్టీ శ్రేణులు, నాయకులు ప్రతి ఒక్కరూ సమన్వయంతో క్షేత్రస్థాయిలో పనిచేసి అభ్యర్థుల విజయానికి గట్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో కులం, మతం, ప్రాంతం, రాజకీయాలతో సంబంధం లేకుండా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించారని వెలంపల్లి గుర్తుచేశారు. ఆ పారదర్శక సుపరిపాలన, అభివృద్ధి కార్యక్రమాలే నేడు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి తిరుగులేని బలమని, అందుకే ప్రజలు, కార్యకర్తలు స్వచ్ఛందంగా పార్టీ వెంట నిలుస్తున్నారని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ప్రస్తుత కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైందని వెలంపల్లి విమర్శించారు. ఎన్నికల వేళ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, సరైన సమయంలో ఓటు ద్వారా ప్రజలు ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించి ఘన విజయం సాధించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## స్థానిక పోరుకు సిద్ధం-ప్రజా సమస్యలపై యుద్ధం

- అడుగడుగునా ఓటర్ల ● ఆదరణ కూరకుల నాగ గెలుపు తధ్యం ● మేయర్ అభ్యర్థిని శ్రీమతి రాయన భాగ్యలక్ష్మి





**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 19 :(వార్త ప్రభ ప్రతినిధి)** మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పశ్చిమ నియోజకవర్గం పరిధిలో 44వ డివిజన్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి కూరాకులనాగేశ్వరరావు (నాగ) ఎన్నికల ప్రచారం డివిజన్ ఎన్నికల ప్రధాన కార్యాలయం కొవ్వూరి బిల్డింగ్ నుండి మొదలై కేటి రోడ్డు మీదగా టేనర్ పేట పోతినపాపయమ్మ వీధి, ఉప్పలపాటి రాయప్ప రాజు వీధి, ఉప్పలపాటి రామచంద్ర రాజు వీధి,తమ్మిన పోతురాజు కళ్యాణమండపం, ఐజాక్ వీధి,టీ ఎమ్ హెచ్ స్కూల్ రోడ్డు కొండ ప్రాంతంలో జరిగింది. డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి నాగ, కార్పొరేషన్ మేయర్ అభ్యర్థి శ్రీమతి రాయన భాగ్యలక్ష్మి ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసిన అనంతరం ప్రచారాన్ని ప్రారంభించారు. డోర్ టు డోర్ ఎన్నికల ప్రచారం కోలాహలంగా సాగింది. అనంతరం కార్పొరేషన్ మేయర్ అభ్యర్థి మాట్లాడుతూ గత మున్సిపల్ కార్పొరేషన్ ఐదు సంవత్సరాల అధికారంలో ఉన్న మేము మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నగరంలో అనేక అభివృద్ధి పనులు చేయడం జరిగిందని రోడ్లు పారిశుద్ధ్యం మంచినీటి సరఫరా వంటి ప్రజలకు మౌలిక వసతులు కల్పన ధ్యేయంగా పని చేసిందన్నారు. డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి కూరాకుల నాగా మాట్లాడుతూ మాజీ మంత్రివర్యులు వెల్లంపల్లి శ్రీనివాస్ ఆశీస్సులతో తనకు కార్పొరేటర్ గా పోటీ చేస్తున్నానని అవకాశం కల్పించారాని డివిజన్లో సమస్యలు పరిష్కరించి డివిజను పశ్చిమ నియోజకవర్గంలోనే ఒక మోడల్ డివిజన్ గా అభివృద్ధి చేసేటందుకు తన శాశక్తుల కృషి చేస్తానన్నారు. అలాగే కొండ ప్రాంత ప్రజలకు సక్రమంగా మంచినీటి సరఫరా అందించేటందుకు అవసరమైన పైపులైన్లు మరమ్మత్తులు విద్యుత్ స్తంభాల మరమ్మత్తులు ఇంటి పట్టాలు తదితర ప్రజల సమస్యల పరిష్కారం చేస్తానని మీడియాకి తెలిపారు. తన గెలుపుతో పాటుగా కూరాకుల నాగ గెలుపు తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## కొండపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ అభ్యర్థినులుగా 10 మంది నామినేషన్లు

- మొత్తం 200 నామినేషన్లు దాఖలు
- టీడీపీ చైర్ పర్సన్ అభ్యర్థిని అమూల్యతో నామినేషన్ వేయించిన ఎమ్మెల్యే వసంత
- వైసీపీ చైర్ పర్సన్ అభ్యర్థిని తేజస్వినితో నామినేషన్ వేయించిన మాజీ మంత్రి జోగి





**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 19 (వార్తా ప్రభ ప్రతినిధి):** కొండపల్లి మున్సిపల్ ఎన్నికల్లో చైర్ పర్సన్ అభ్యర్థులుగా మొత్తం పది మంది నామినేషన్లు దాఖలు చేశారు. ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులతో పాటు రెబల్, డమ్మీ, స్వతంత్ర అభ్యర్థులు కూడా నామినేషన్లు వేశారు. ఎన్డీయే కూటమి బలపర్చిన టీడీపీ అభ్యర్థిని కన్నెగంటి అమూల్య నామినేషన్ దాఖలు చేయగా, ఆ పార్టీ రెబల్ అభ్యర్థినిగా మాజీ కౌన్సిలర్, న్యాయవాది వల్లూరు జమాయి దేవ కుమారి అలియాస్ అమ్మాజీ నామినేషన్ వేశారు. టీడీపీ డమ్మీ అభ్యర్థిగా కన్నెగంటి సురేఖ నామినేషన్ దాఖలు చేశారు. కాంగ్రెస్ పార్టీ నుంచి కటికల సుగుణ నామినేషన్ దాఖలు చేయగా, వైసీపీ చైర్ పర్సన్ అభ్యర్థినిగా నల్లమోతు తేజస్విని నామినేషన్ దాఖలు చేయగా, బీజేపీ రెబల్ అభ్యర్థినిగా తురక సుష్మ, బీసీవై పార్టీ అభ్యర్థినిగా పగిడిపల్లి లక్ష్మీ ప్రసన్న, స్వతంత్ర అభ్యర్థినిగా పరగటి సుమలత నామినేషన్లు దాఖలు చేశారు. సోమవారం పరిశీలన అనంతరం టీడీపీ - 62, వైసీపీ - 74, జనసేన - 11, ఇండిపెండెంట్లు - 42, బీఎస్పీ - 1, బీజేపీ - 5, సీపీఎం - 4, కాంగ్రెస్ పార్టీ -1 నుంచి మొత్తం 200 నామినేషన్లు దాఖలయ్యాయి. ఎన్డీయే కూటమి బలపర్చిన టీడీపీ చైర్ పర్సన్ అభ్యర్థిని కన్నెగంటి అమూల్య, 30 మంది కూటమి అభ్యర్థులతో ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ నామినేషన్లు దాఖలు చేయించారు. వైసీపీ చైర్ పర్సన్ అభ్యర్థిని నల్లమోతు తేజస్విని, 40 మంది వార్డు కౌన్సిలర్ అభ్యర్థులతో మాజీ మంత్రి జోగి రమేష్ నామినేషన్లు దాఖలు చేయించారు. మొత్తంగా కొండపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ పదవికి 10 మంది నామినేషన్లు దాఖలు చేయడంతో రాజకీయంగా ఆసక్తి నెలకొంది. నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ అనంతరం బరిలో ఎంత మంది అభ్యర్థులు నిలుస్తారన్నది ఉత్కంఠగా మారింది.

## 40 డివిజన్లో వైసీపీ అభ్యర్థి అల్లం భవన్ కుమార్ జోరుగా ప్రచారం



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 19 :(వార్త ప్రభ ప్రతినిధి)** ఎన్నికల ప్రచారంలో భాగంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 40 వ, డివిజన్ అభ్యర్థి అల్లం భూవన్ కుమార్ డివిజన్లో ముమ్మరంగా ప్రచారం చేశారు. ప్రచారంలో భాగంగా ఏకలవ్య నగర్ ఊర్మిళ నగర్ మెయిన్ రోడ్డు, ప్రజాశక్తి నగర్ తదితర ప్రాంతాలలో స్థానిక నాయకులతో మరియు కార్యకర్తలతో అభిమానులతో కోలహాలంగా ప్రచారంలో పాల్గొన్నారు. భువన్ కుమార్ అభ్యర్థి మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అధ్యక్షతన తమ పశ్చిమ నియోజక వర్గ మాజీ ఎమ్మెల్యే ,మంత్రి వెలంపల్లి శ్రీనివాస రావు ఆశీస్సులతో నేను పార్టీ అభ్యర్థి గా నామినేషన్ వేయడం జరిగింది. గత వైసిపి ప్రభుత్వం లో పాత 43 కొత్త 40 డివిజన్ అభివృద్ధి దాదాపుగా 100 కోట్లకు పై మాటేనని వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంలో డివిజన్లో మౌలిక సదుపాయాలు డ్రైనేజీ వ్యవస్థ, త్రాగునీరు, పరిశుభ్రత ,డివిజన్లో వాటర్ ట్యాంక్ నిర్మాణం ఇవన్నీ కూడా గత కాంగ్రెస్ ప్రభుత్వం లోనే అభివృద్ధి సాధించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తాను గెలుపొందిన మరుక్షణమే డివిజన్ పేద బడుగు బలహీన వర్గాలకు కళ్యాణమండపం అవసరం ఉందని తన దృష్టికి వచ్చిందని నేను గెలిచిన మరుక్షణమే తన ప్రతిపాదన కళ్యాణ మండపం ప్రతిపాదన చేస్తానని మాటిస్తూ గడప గడప కు ప్రచారంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కంటి శ్రీనివాస రెడ్డి , మాజీ కార్పొరేటర్ బాపతీ కోటిరెడ్డి,స్థానిక సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఈ ప్రచారంలో పాల్గొన్నారు.

## భవానిపురంలో 34వ డివిజన్ కూటమి అభ్యర్థిని పొనుగుపాటి విజయలక్ష్మి ఎన్నికల ప్రచారం



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 19 :(వార్త ప్రభ ప్రతినిధి)** విజయవాడ భవానీపురం స్వాతి థియేటర్ ప్రాంతంలో 34వ డివిజన్ కూటమి బలపరిచిన టీడీపీ అభ్యర్థిని పొనుగుపాటి విజయలక్ష్మి ఎన్నికల ప్రచార యాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం బలపరిచిన టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులకు, ముఖ్యంగా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, లోకేష్, ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), పశ్చిమ నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న,ఎమ్మెల్యే సుజనా చౌదరిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తాను 34వ డివిజన్ నుంచి పోటీ చేస్తున్నానని, డివిజన్‌లో సీనియర్ తెదేపా నాయకులు చిన్నసుబ్బయ్య చేసిన అనేక సేవా కార్యక్రమాలు, అభివృద్ధిని గుర్తించి కూటమి నాయకత్వం తనకు ఈ అవకాశం ఇచ్చిందన్నారు. డివిజన్ అభివృద్ధికి ఎలాంటి లోటు చేయకుండా, పూర్తి స్థాయిలో కష్టపడి పనిచేస్తానని మరియు కూటమి ప్రభుత్వాన్ని మరింత గట్టిగా ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని ఆమె ఈ సందర్భంగా స్పష్టం చేశారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఓటమి నాయకత్వాన్ని బలపరచాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచార యాత్రలో 34వ డివిజన్ టిడిపి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళలు కమ్మని సద్దులు, హద్దే లేని అట పాటలు....



**పెనుగంచిప్రోలు - అక్టోబర్ 19( వార్త ప్రభ )** పెనుగంచిప్రోలు మండలం ముచ్చింతల గ్రామం లో సోమవారం నాడు సూర్యుడు పడమట వాలుతుండగా ఆ నారింజ రంగుతో కూడిన చల్లని హాయి అయిన మలిసంధ్యకు మరింత అందాన్ని తెచ్చేలా.. తీరొక్క రంగులతో బతుకమ్మలు ఇళ్లలోంచి వీధుల్లోకొచ్చి ఓ చోట చక్కగా అలికి పరిచిన ముగ్గులపై కొలువుతీరాయి. సూర్యుడు పడమట వాలుతుండగా ఆ నారింజ రంగుతో కూడిన చల్లని హాయి అయిన మలిసంధ్యకు మరింత అందాన్ని తెచ్చేలా.. తీరొక్క రంగులతో బతుకమ్మలు ఇళ్లలోంచి వీధుల్లోకొచ్చి ఓ చోట చక్కగా అలికి పరిచిన ముగ్గులపై కొలువుతీరాయి. వాటి చుట్టూ పట్టు పరికిణీలు, పట్టు చీరల్లో నగల ధగధగలు, గాజుల గలగలతో యువతులు, మహిళలు చేరి ఆడిపాడారు. ఉయ్యాలో ఉయ్యాల అంటూ వారు అందుకున్న పాటలకు, కోలాటాల సందడికి, డీజేల మోతకు వీధులు హోరెత్తిపోయాయి. చీకట్లు కమ్ముకుంటుండగా మహిళలంతా బతుకమ్మలను చెరువుల్లో నిమజ్జనం చేసి.. ఒడ్డున కూర్చుని సద్దులు తిని.. పాటలు పాడుకుంటూ మహిళా భక్తులు ఇళ్లకు చేరుకున్నారు...

## దసరా వేడుక అందరికీ కానుక



వచ్చెను వచ్చెను దసరా
తెచ్చెను తెచ్చెను సరదా
పల్లె పల్లెలో పండుగ
అందరి మదిలో వేడుక
ఇల కోడి పందాలతో
ఇక కొత్త వస్త్రాలతో
జరుపుకునే పర్వదినము
మిన్నంటే సంబరంతో
వస్తుంది నవమి నాడు
విజయమే బ్రతుకున చూడు
దసరా అనిన శుభదినము
పొంగిపొర్లు సంతోషము
మన సంస్కృతికి అద్దము
భారతీయుల ఆచారము
తెలిపే పండుగ దినము
అక్షరాలది సత్యము

-గద్వాల సోమన్న,
ఎమ్మిగనూరు,
సెల్ :9966414580

# 14వ డివిజన్‌లో హోరాహోరీ ప్రచారం.. గెలుపెవరిదో!

### కట్ట లక్ష్మి తులసి , మహమ్మద్ ముంతాజ్ బేగం మధ్య ఆసక్తికర పోరు..

### అభ్యర్థుల ప్రచారంతో వేడెక్కిన రాజకీయం




**మచిలీపట్నం అక్టోబర్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం నగరపాలక సంస్థ ఎన్నికల నేపథ్యంలో సుకర్లాబాద్‌లోని 14వ డివిజన్ రాజకీయ చర్చలకు కేంద్రంగా మారుతోంది. కార్పొరేటర్ అభ్యర్థిగా కూటమి తరఫున తెలుగుదేశం పార్టీ కు చెందిన కట్ట లక్ష్మి తులసి , వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మహమ్మద్ ముంతాజ్ బేగం ఎన్నికల ప్రచారంలో పోటాపోటీగా ముందుకు సాగుతున్నారు. ఇద్దరు అభ్యర్థులు తమదైన శైలిలో ఓటర్లను కలుస్తూ మద్దతు కూడగట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. దీంతో ఈ డివిజన్‌లో ఎన్నికల వాతావరణం ఆసక్తికరంగా మారింది. 14వ డివిజన్ కార్పొరేటర్ గా బీసీ మహిళకు కేటాయించడంతో కట్ట లక్ష్మి తులసి కూటమి పార్టీ తెలుగుదేశం తరఫున బరిలో నిలిచారు. ఆమె కుమారుడు కట్ట రామ్‌చరణ్‌కు స్థానికంగా వివాదరహిత వ్యక్తిగా పేరుందని, పార్టీ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. స్థానిక డివిజన్ పై మంచి పట్టు ఉండటం, సమస్యలపై అవగాహన, ప్రజలతో ఉన్న పరిచయాలు తమకు అనుకూలంగా మారుతాయని కూటమి శ్రేణులు భావిస్తున్నాయి. కట్ట రామ్‌చరణ్ అమ్మ లక్ష్మి తులసి ని గెలిపిస్తే డివిజన్ అభివృద్ధికి మరింత కృషి చేసే అవకాశం ఉంటుందని స్థానికులకు వివరిస్తూ మద్దతు కోరుతున్నారు. ప్రజల అవసరాలను గుర్తించి, సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తామనే హామీతో ఓటర్లను ఆకట్టుకుంటున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో రెట్టింపు ఉత్సాహంతో డివిజన్ కార్యకర్తలతో కలిసి డివిజన్లో జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. 14 వ డివిజన్ కూటమి విజయం పై కార్యకర్తలు ధీమా వ్యక్తం చేస్తున్నారు.మరోవైపు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మహమ్మద్ ముంతాజ్ బేగం సైతం ప్రచారంలో తనదైన వ్యూహంతో ముందుకు సాగుతున్నారు. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో మహమ్మద్ భాష సతీమణి ముంతాజ్ బేగం విజయం సాధించి, డివిజన్‌లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రాతినిధ్యం వహించిన నేపథ్యాన్ని పార్టీ శ్రేణులు ప్రస్తావిస్తున్నాయి. గత ఎన్నికల అనుభవం, పార్టీకి ఉన్న స్థానిక పరిచయాలు, కార్యకర్తల మద్దతుతో ఈసారి కూడా ఓటర్ల ఆదరణ పొందేందుకు ప్రయత్నిస్తున్నారు.ఇరువర్గాలు ఇంటింటి ప్రచారానికి ప్రాధాన్యం ఇస్తూ ఓటర్లను ప్రత్యక్షంగా కలుస్తున్నాయి. డివిజన్‌లోని స్థానిక సమస్యలు, అభివృద్ధి అవసరాలు, ప్రజలకు అందుబాటులో ఉండే నాయకత్వం వంటి అంశాలు ప్రచారంలో ప్రాధాన్యం సంతరించుకుంటున్నాయి.

**ఓటర్ల తీర్పుపై ఉత్కంఠ** ఒకవైపు కట్ట లక్ష్మి తులసి కి కూటమి మద్దతుగా టీడీపీ శ్రేణులు ప్రచారం నిర్వహిస్తుండగా, మరోవైపు మహమ్మద్ ముంతాజ్ బేగం కు మద్దతుగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తమ ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నారు. ఇరుపక్షాల ప్రచారంతో 14వ డివిజన్‌లో రాజకీయ సందడి నెలకొంది.అభ్యర్థుల వ్యక్తిగత పరిచయాలు, పార్టీల బలాబలాలు, స్థానిక సమస్యలపై వారి వైఖరి, ఓటర్ల ఆదరణ.. ఇలా పలు అంశాలు ఈ ఎన్నికలు పోటీ చేసే అభ్యర్థులు అస్త్రాలుగా ఎంచుకున్నారు. చివరకు ఓటర్లు ఏ అభ్యర్థికి పట్టం కడతారు? ఎవరి ప్రచారానికి ప్రజల నుంచి ఎక్కువ ఆదరణ లభిస్తుంది? అన్నది స్థానికంగా ఉత్కంఠ ని రేకెత్తిస్తోంది. ఈ ఎన్నికలలో 14వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి గెలుపు పై ఆసక్తి నెలకొంది

## ఎంపీపీ స్థానాల కేటాయింపులో మాదిగలకు సముచిత ప్రాధాన్యం కల్పించాలి

**-ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు కి ఎమ్మార్పీఎస్ నాయకుల వినతి**



**గన్నవరం, అక్టోబర్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**గన్నవరం నియోజకవర్గ పరిధిలోని ఎంపీపీ స్థానాల కేటాయింపులో మాదిగ సామాజిక వర్గానికి సముచిత ప్రాధాన్యం కల్పించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు లియార్లగడ్డ వెంకట్రావు నిలి కోరారు. ఈ మేరకు శనివారం రాత్రి విజయవాడలోని ఆయన కార్యాలయంలో ఎమ్మెల్యే ని కలిసి వినతిపత్రం అందజేశారు.బాపులపాడు మండల ఎంపీపీ స్థానాన్ని ఎస్సీ జనరల్‌కు, గన్నవరం మండల ఎంపీపీ స్థానాన్ని ఎస్సీ మహిళకు కేటాయించిన నేపథ్యంలో.. ఈ రెండు స్థానాల్లో ఒకటి మాదిగలకు, మరొకటి మాల సామాజిక వర్గానికి కేటాయించేలా సముచిత నిర్ణయం తీసుకోవాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. స్థానిక సంస్థల్లో అన్ని వర్గాలకు తగిన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడం ద్వారానే సామాజిక న్యాయం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎంఈఎఫ్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి దేవరపల్లి విక్టర్‌బాబు మాదిగ మాట్లాడుతూ.. ఎస్సీ రిజర్వేషన్ పరిధిలోని ఎంపీపీ స్థానాల కేటాయింపులో మాదిగ సామాజిక వర్గానికి తగిన ప్రాధాన్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ని కోరినట్లు తెలిపారు.గన్నవరం నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ ఇన్‌ఛార్జి మంద వేణు మాదిగ మాట్లాడుతూ.. బాపులపాడు, గన్నవరం మండలాల ఎంపీపీ స్థానాల కేటాయింపులో మాదిగలకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేసినట్లు పేర్కొన్నారు. తమ వినతిని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు సానుకూలంగా పరిశీలించి, సామాజిక న్యాయం దిశగా తగిన నిర్ణయం తీసుకుంటారనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బాపులపాడు మండల ఎమ్మార్పీఎస్ ఇన్‌ఛార్జి పింగళి జోజిబాబు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాము తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డీకే బాలాజి



**మచిలీపట్నం అక్టోబర్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కలెక్టరేట్ ఆవరణలోని ఈవీఎంల గోదామును సోమవారం జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజి తనిఖీ చేశారు. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు తనిఖీల్లో భాగంగా జిల్లా కలెక్టర్ ఈవీఎంలు భద్రపరచిన గోదాము, వాటి సీళ్లు, సెక్యూరిటీ, సీసీ కెమెరాల పనితీరును పరిశీలించి రిజిస్టర్ లో సంతకం చేశారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న భద్రత సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## ఘనంగా శ్రీ కొండలమ్మ అమ్మవారి గ్రామోత్సవం...

**● ప్రత్యేక పూజలు చేసి ఊరేగింపును ప్రారంభించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ● ఉత్సవ వాహనాన్ని స్వయంగా నడుపుతూ భక్తుల్లో ఉత్సాహం నింపిన ఎమ్మెల్యే రాము...● శక్తి వేషాలు, డప్పు వాయిద్యాలు, కోలాటాలు, కేరళ కళారూపాలు ప్రత్యేక ఆకర్షణ... ● స్వయంగా అన్న ప్రసాదం వడ్డిస్తూ...20 వేల మంది భక్తులకు అఖండ అన్న సమారాధన ప్రారంభించిన ఎమ్మెల్యే రాము ● దసరా పండుగను ప్రజలందరూ సుఖసంతోషాలతో జరుపుకోవాలి:ఎమ్మెల్యే రాము ● ప్రజలందరిపై అమ్మవారి కరుణాకటాక్షాలు ఉండాలి...ఏం.ఎల్. ఏ.రాము**





**గుడ్లవల్లేరు: అక్టోబర్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రజలందరూ దసరా పండుగను సుఖసంతోషాలతో జరుపుకోవాలని, అమ్మవారి కరుణాకటాక్షాలు ప్రతి ఒక్కరిపై ఉండాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆకాంక్షించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరికీ మేలు జరగాలని, రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ కూటమి ప్రభుత్వం మరిన్ని విజయాలు సాధించాలని ఆయన ప్రార్థించారు.గుడ్లవల్లేరు మండలం వేమవరంలోని ప్రసిద్ధ శ్రీ కొండాలమ్మ అమ్మవారి దేవస్థానంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన గ్రామోత్సవ ఊరేగింపు భక్తిశ్రద్ధల నడుమ అత్యంత వైభవంగా ప్రారంభమైంది. దుర్గాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ కనకదుర్గాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారికి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి ఉత్సవ విగ్రహాలను ఏర్పాటు చేసిన వాహన రథానికి శాస్త్రోక్తంగా పూజలు చేసి గ్రామోత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉత్సవ వాహనాన్ని స్వయంగా నడుపుతూ భక్తుల్లో ఉత్సాహాన్ని నింపారు.అమ్మవారి గ్రామోత్సవం భక్తజన సందోహం మధ్య కన్నుల పండువగా సాగింది. ఎమ్మెల్యే రాముతో పాటు కూటమి నాయకులు, మండల ప్రముఖులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఊరేగింపులో ప్రదర్శించిన శక్తి వేషాలు, డప్పు వాయిద్యాలు, కోలాటాలు, కేరళతో పాటు దక్షిణ భారత సంప్రదాయ కళారూపాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సంప్రదాయ కళాప్రదర్శనలు, మంగళ వాయిద్యాల నడుమ సాగిన ఊరేగింపుతో వేమవరం గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.ముందుగా దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన నవరాత్రుల అఖండ అన్న సమారాధన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రాము పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు. భక్తులకు స్వయంగా అమ్మవారి అన్న ప్రసాదాన్ని వడ్డిస్తూ ఎమ్మెల్యే రాము సమారాధనను ప్రారంభించారు. 20వేల మంది పైగా భక్తులకు సమారాధన ఏర్పాట్లు చేశామని అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ శరన్నవరాత్రి ఉత్సవాలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని, భక్తి భావంతో నిర్వహించే ఇటువంటి వేడుకలు ప్రజల్లో ఐక్యతను, ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. అమ్మవారి గ్రామోత్సవంలో భక్తులతో కలిసి పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అమ్మవారి దయతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, ప్రతి కుటుంబంలో శాంతి, సౌభాగ్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఈ ఏడాది శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని, భక్తుల భాగస్వామ్యంతో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు మరింత వైభవంగా కొనసాగాలని అన్నారు. అనంతరం అంగులూరు గ్రామంలో ఆంజనేయ స్వామి గుడిలో జరుగుతున్న దేవి నవరాత్రులు ఉత్సవంలో పాల్గొని అమ్మవారికి పూజలు చేసి అన్న సమారాధన కార్యక్రమం ప్రారంభించారు.ఊరేగింపు కార్యక్రమాల్లో ఆలయ ధర్మకర్తల కమిటీ చైర్మన్ ఈడే మోహన్, ఈవో ఆకుల కొండలరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ పొట్లూరి రవి,గుడ్లవల్లేరు మండల టిడిపి అధ్యక్షుడు పోలవరపు వెంకటరావు, టిడిపి నాయకులు వల్లభనేని వెంకట్రావు, కొడాలి రామరాజు, వెనిగళ్ళ నాగేశ్వరరావు, చేకూరు జగన్మోహన్రావు,వల్లభనేని రంగబాబు, పెన్నేరు రమేష్, పెద్దిపోయిన రాజు,తోట మల్లి, వల్లభనేని సుబ్బారావు, అట్లూరి స్వరూప్, కంచర్ల ప్రకాష్, జోజి, అబ్దుల్ సత్తార్, కళ్యాణపు నవాబు, కంచనపల్లి సుబ్రహ్మణ్యం,ఈడే కృష్ణ, తూముపద్మజ, ఏడుకొండలు, మరియు ఆలయ కమిటీ సభ్యులు...లిఅంగలూరు నాయకులు:-లి వెంకటేశ్వరరావు, ధన కోటి, బండి శ్రీకాంత్, ఫణి బాబు, నాగేంద్రబాబు, చిలుములకొండ, లీల,జనసేన నాయకులు:- తోట చిన్నారి, వేలాదిగా భక్తులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## జడ్పీ చైర్మన్ గా తన అభ్యర్ధాత్వాన్ని పరిశీలించండి



**గన్నవరం, అక్టోబర్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జిల్లా పరిషత్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా కృష్ణాజిల్లా నుండి జిల్లా పరిషత్ చైర్మన్ అభ్యర్థిగా వారి అభ్యర్థిత్వాన్ని పరిశీలించమని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి, గన్నవరం నియోజకవర్గ పరిశీలకు రాలు శ్రీమతి ఆకుల జయసత్య ని కోరిన తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు జాస్తి వెంకటేశ్వరరావు, కవిత దంపతులు.

## ఎలక్షన్ కమిషన్ ఆదేశాలను తూచా తప్పరాదు.

**ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగాలి : ఆర్వో బాణావతు రవి.**



**పెదపారుపూడి, అక్టోబర్ 19 (వార్తాప్రభ)** : ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా ఎన్నికలు జరపడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని మండల ఎన్నికల రిటర్నింగ్ అధికారి బాణావతు రవి తెలిపారు. రానున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పెదపారుపూడి ఎంపీడీవో కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఆర్వో బాణావతు రవి మాట్లాడుతూ జరగనున్న ఎన్నికలు శాంతియుతంగా జరిగేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. ఈ నెల 21 నుంచి 23వ తేదీ వరకు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చని, అభ్యర్థులు నామినేషన్లు వేసేందుకు అభ్యర్థులతో పాటు మరో ఇద్దరు మాత్రమే కార్యాలయానికి రావాలని సూచించారు. మిగిలిన పార్టీ నాయకులు, కార్యకర్తలు కార్యాలయానికి 100 మీటర్ల దూరంలో ఉండాలని, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరు అధికారులకు సహకరించాలని, ఎలక్షన్ కమిషన్ ఆదేశాలను ధిక్కరించే వారిపై చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు.

## రేపటినుండి జడ్పిటిసి ఎంపిటిసి నామినేషన్ల స్వీకరణ

**మండల పరిధిలో ఒక జడ్పిటిసి 11 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు**

**గ్రామాల్లో వేడెక్కుతున్న రాజకీయం**




**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 19(వార్తా ప్రభ ప్రతినిధి):**జడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికల నోటిఫికేషన్ ప్రకారం రేపటినుండి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానుంది. మండల పరిధిలోని ఒక జడ్పీసీటీసీ స్థానానికి, 11 ఎంపీటీసీ స్థానాలకు నవంబర్ 3న ఎన్నికలు జరగనున్నాయి. ఈనెల 21 నుండి 23 నామినేషన్ల స్వీకరణ,24 న పరిశీలన, 27 న ఉపసంహరణ తో ప్రక్రియ కొనసాగునుంది. నామినేషన్ల స్వీకరణకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఉదయం 10.30 నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ ప్రక్రియ జరగనుందని ఎలక్షన్ రిటర్నింగ్ అధికారి అజిత కుమారి తెలిపారు. జడ్పిటిసి స్థానానికి జిల్లా పరిషత్ కార్యాలయంలో, ఎంపిటిసి స్థానాలకు ఎంపీడీవో కార్యాలయంలో నామినేషన్లు స్వీకరించనున్నారు. దీంతో పార్టీలు అభ్యర్థుల వేటలో పడ్డాయి. జడ్పిటిసి స్థానం ఎస్సీ జనరల్ కు కేటాయించగా, ఎంపీపీ జనరల్ మహిళ కు దక్కనుంది. అన్ని పార్టీలతో సమావేశం ఏర్పాటు చేసి ఎన్నికల నిబంధనలు సూచికలను తప్పనిసరిగా పాటించాలని అజిత కుమారి తెలిపారు.

## మహిషాసురమర్దిని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ కనకదుర్గమ్మ తల్లి





**ఆగిరిపల్లి అక్టోబర్ 19 (వార్తా ప్రభ దినపత్రిక):** స్థానిక వరాహ పుష్కరిణి సమీపంలో, నవరాత్రులు పురస్కరించుకుని,9 వ రోజు శ్రీ కనకదుర్గమ్మ తల్లి మహిషాసురమర్దిని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. లలిత సహస్రనామము, కుంకమర్చిన, చండీ హోమము, సాయంత్రము కుంకుమార్చన బలిహరణ వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారి దివ్యదర్శనంతో ఆలయ ప్రాంగణం భక్తి శ్రద్ధలతో సందడిగా మారింది. పెద్ద సంఖ్యలో అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి సిహెచ్ సాయి పర్యవేక్షణలో,ఆలయ ప్రధాన అర్చకులు దేవులపల్లి శ్రీనివాసు మాట్లాడుతూ,మహిషాసురమర్దిని అవతారం దుర్గాదేవి శక్తి, ధైర్యం, ధర్మ పరిరక్షణకు ప్రతీకగా నిలుస్తుందని, మహిషాసురుడు అనే రాక్షసుడి ఆగడాలను అంతమొందించి, లోకాలకు శాంతిని ప్రసాదించేందుకు అమ్మవారు ఈ మహిమాన్వితమైన అవతారాన్ని అన్నారు.

**మహిషాసురమర్దినిదుష్టశిక్షణ -- శిష్టరక్షణ: దుష్టశక్తులను సంహరించి, సజ్జనులను రక్షించే శక్తికి అమ్మవారు ప్రతీక.** అధర్మంపై మహిషాసురుడిని సంహరించడం ద్వారా ధర్మం ఎప్పటికీ విజయం సాధిస్తుందని తెలిపారు. అమ్మవారి చేతుల్లోని త్రిశూలం, ఖడ్గం తదితర ఆయుధాలు దుష్టశక్తుల నిర్మూలనకు సంకేతాలు అని, భక్తులకు ధైర్యాన్ని, మనోబలాన్ని ప్రసాదించే జగన్మాతగా అమ్మవారు పూజలందుకుంటారనీ, భక్తుల అమ్మవారిని భక్తిశ్రద్ధలతో ఆరాధిస్తే సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం.చండీ హోమంలో నీలం ఆంజనేయులు, మాధవి దంపతులు, నంజం రామకృష్ణ , శ్రీలక్ష్మి దంపతులు, వీరమాచనేని ఉమామహేశ్వరరావు, నాగమణి దంపతులు, పామర్తి దుర్గాప్రసాద్, శిరీష దంపతులు, మల్లవల్లి రవి, లక్ష్మీ దంపతులు పాల్గొన్నారు. ఆలయ అర్చకులు దేవులపల్లి శ్రీనివాసమూర్తి, గంగాధర శాస్త్రి ల ఆధ్వర్యంలో చండీ హోమం జరిగింది.

## మున్సిపల్ చైర్మన్ కూటమి అభ్యర్థి బర్రె ఇళయరాజాకు 'బి-ఫామ్'ను అందజేసిన మంత్రి



**ఏలూరు/నూజివీడు, అక్టోబర్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నూజివీడు పట్టణం మంత్రి కాంపు కార్యాలయం సోమవారం నూజివీడు మున్సిపల్ చైర్మన్ కూటమి అభ్యర్థి బర్రె ఇళయరాజాకు, రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాలు శాఖ మంత్రి కొలుసు పార్థసారథి "బి-ఫామ్" ను అందజేసి ఆశీర్వదించారు.ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వ పాలన పట్ల ప్రజల్లో విశేష ఆదరణ ఉందన్నారు. మున్సిపాలిటీ సర్వతో ముఖాభివృద్ధికి, ప్రజలు మౌళిక వసతులు కల్పనకు కూటమి అభ్యర్థులు నూరుశాతం గెలుపు ఎంతో ఆవశ్యకమని స్పష్టం చేశారు. నూజివీడు పట్టణాన్ని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు అందరూ సమన్వయంతో కృషిచెయ్యాలని పిలుపునిచ్చారు. చైర్మన్ అభ్యర్థి బర్రె ఇళయరాజాతో పాటు కూటమిపార్టీ కౌన్సిలర్లు అభ్యర్థులందరినీ భారీమెజారిటీతో గెలిపించేందుకు కూటమి శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేయ్యాలని సూచించారు.బి-ఫామ్ అందుకున్న అనంతరం చైర్మన్ అభ్యర్థి బర్రె ఇళయరాజా మాట్లాడుతూ తనపై నమ్మకంతో మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసి, ఆశీస్సులు అందించిన పార్టీఅధిష్టానంకు, మంత్రి కొలుసు పార్థసారథికి కృతజ్ఞతలు తెలిపారు. పట్టణ ప్రజలు సమస్యలు పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉంటూ, నూజివీడు అభివృద్ధికి శక్తివంచన లేకుండా పనిచేస్తానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఏపి అగ్రికల్చర్ మిషన్ వైస్-చైర్మన్, నూజివీడు నియోజకవర్గ పరిశీలకులు మర్రిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీరామకృష్ణ, పోటీలో ఉన్న కౌన్సిలర్లు అభ్యర్థులు, ముఖ్యనాయకులు, వార్డు నాయకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలకు, నూజివీడు నియోజకవర్గ ప్రజలకు దసరా శుభాకాంక్షలు

**-రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి**



**నూజివీడు, అక్టోబర్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నూజివీడు పట్టణం మంత్రి క్యాంపు కార్యాలయంలో సోమవారం రాష్ట్ర ప్రజలకు, నూజివీడు నియోజకవర్గ ప్రజలకు రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాలు శాఖ మంత్రి కొలుసు పార్థసారథి దసరా శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అయిన విజయదశమి (దసరా) పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రజలకు, నూజివీడు నియోజకవర్గ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. దుష్టశక్తులుపై దైవిక శక్తులు సాధించిన విజయానికి, ధర్మసంస్థాపనకు దసరా పండుగ నిదర్శనమని పేర్కొన్నారు. జగన్మాత అయిన దుర్గాదేవిఅమ్మ వారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయుర ఆరోగ్యాలు, అష్టఐశ్వర్యంతో వెల్లివిరియాలని ఆకాంక్షించారు. రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకు పోవాలని, ముఖ్యంగా రైతాంగం పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని, ప్రజలంతా సంతోషంగా పండుగను జరుపుకోవాలని కోరారు. సమాజంలో శాంతి, సామరస్యం, సౌభ్రాతృత్వం మరింత పరిఢవిల్లాలని, విజయదశమి స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ తమ లక్ష్యాలను సాధించి విజయాలు అందుకోవాలని ఆయన ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఏపి అగ్రికల్చర్ మిషన్ వైస్-చైర్మన్, నూజివీడు నియోజకవర్గ పరిశీలకులు మర్రిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీరామకృష్ణ, పట్టణ ప్రముఖులు, కూటమి నాయకులు, పట్టణ, మండల, గ్రామాలు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా ప్రియదర్శిని కాలనీలో శ్రీ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్న వ్యాపారవేత్త కోగంటి సత్యం



**విజయవాడ పశ్చిమ ,అక్టోబర్ 19 : (వార్త ప్రభ ప్రతినిధి)** దసరా మహోత్సవాల సందర్భంగా భవానిపురం ఇందిరా ప్రియదర్శిని కాలనీలో అల్లంకి సత్యనారాయణ చే వ్యవస్థాపించబడిన శ్రీ కనకదుర్గ అమ్మవారి దసరా మహోత్సవాల్లో సోమవారం సాయంత్రం ప్రముఖ వ్యాపారవేత్త కోగంటి సత్యనారాయణ పాల్గొని అమ్మవారికి పూజలు చేశారు. ఈ సందర్భంగా కోగంటి సత్యనారాయణకు జనసేన నాయకులు తిరుపతి సురేష్, ప్రియదర్శిని కాలనీ దసరా ఉత్సవ భక్త బృందం శ్రీ కనకదుర్గ అమ్మవారి దసరా మహోత్సవ కమిటీ సభ్యులు అల్లంకి బాలసుబ్రమణ్యం తదితరులు సాదరంగా స్వాగతించి శాలువాతో సత్కరించారు. అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# భక్తి సంగీతపు పరవశంతో నాదబ్రహ్మోత్సవం 26 కార్యక్రమం



శేరిలింగంపల్లి,అక్టోబర్ 19 (వార్తాప్రభ):అన్నమయ్యపురం లో అన్నమయ్య సంకీర్తనల మాధుర్యం.. భక్తి సంగీతపు పరవశంతో నాదబ్రహ్మోత్సవం--26 తొమ్మిదో రోజు కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. అన్నమాచార్య భావనా వాహిని ఆధ్వర్యంలో దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రముఖ గాయని శ్రీనిధి తిరుమల స్వరార్చనతో



భక్తులను అలరించారు.విష్ణు సహస్రనామం, లక్ష్మీ అష్టోత్తరం, అన్నమాచార్య అష్టోత్తరం, లలితా సహస్రనామ పారాయణాలతో కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం శ్రీనిధి తిరుమల 'ఆమెతో ఏమి', 'జగదానంద కారక', 'బ్రహ్మ కడిగిన పాదము', 'బ్రహ్మమొక్కటే', 'అదివో అల్లదివో' తదితర సంకీర్తనలను మధురంగా ఆలపించారు.రాజేశ్వరరావు కీబోర్డుపై, అజయ్ తబలాపై సహకారం అందించారు.ముఖ్య అతిథులు పద్మభూషణ్ డా. కె.ఐ. వరప్రసాద్ రెడ్డి, తెలుగు టైమ్స్ సంపాదకులు చెన్నూరు సుబ్బారావు అన్నమయ్య సంకీర్తనల ప్రచారంలో పద్మశ్రీ డా. శోభారాజు చేస్తున్న సేవలను కొనియాడారు.యువ కళాకారులను ప్రోత్సహిస్తూ, దశాబ్దాలుగా ఆధ్యాత్మిక సంగీత సేవలను కొనసాగిస్తున్న అన్నమాచార్య భావనా వాహిని కృషి ప్రశంసనీయమన్నారు.ముగింపులో స్వరసిద్ధి వేంకటేశ్వర స్వామివారికి మంగళహారతి సమర్పించి భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. భక్తి సంగీతం, అన్నమయ్య సంకీర్తనల మాధుర్యంతో తొమ్మిదో రోజు వేడుకలు విజయవంతంగా ముగిశాయి.

# ఎంపీపీ రేసులో గరికపాటి జయపాల్..!

**సీనియర్ నేతగా టీడీపీ బలోపేతానికి అనేక సేవలు అందించిన గరికపాటి**



జి.కొండూరు:అక్టోబర్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)జి.కొండూరు మండలం, పినపాక గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన గరికపాటి జైపాల్ ఎంపీపీ అభ్యర్థి రేసులో ఉన్నారు.పార్టీ తరుపున తనకు అవకాశం కల్పిస్తే ఎంపీపీ అభ్యర్థిగా పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని గరికపాటి జైపాల్ సోమవారం వెల్లడించారు.పార్టీ సీనియర్ నేతగా, పార్టీ బలోపేతానికి కృషి చేశానని జి.కొండూరు ఎంపీపీ స్థానం ఎస్సీకి రిజర్వ్ కావడంతో ఎంపీపీ అభ్యర్థిగా పోటీ చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నానని, అయితే పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉంటానని అన్నారు.

**పార్టీ లో గరికపాటి ప్రస్థానం:** తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి జయపాల్ పార్టీకి వీర విధేయుడుగా ఉంటూ పార్టీ అభివృద్ధికి తమ సామాజిక వర్గంలో అనేక రకాలుగా తోడ్పాటును అందిస్తూవచ్చారు. 2022 లో టీడీపీ తరపున జడ్పిటిసి అభ్యర్థిగా జి.కొండూరు మండలంలో పోటీ చేసి స్వల్ప మెజారిటీతో ఓటమిపాలయ్యారు.నాటి అధికార పార్టీ వైసీపీ హవాలో తన ఆరోగ్యం సహకరించక పోయినా జడ్పిటిసి గా నామినేషన్ వేసి చివరి క్షణం వరకు పోరాడారు. జగన్ హవా మరియు అన్ని ఏకగ్రీవాలు అవుతున్నప్పటికీ జయపాల్ పోటీకి వెనకాడలేదు.1994లో మండలంలోని పినపాక గ్రామంలో వార్డు మెంబర్ గా,2001లో సర్పంచ్ గా ఆయన టీడీపీ నుంచి గెలిచారు. ఆయన సేవలను గుర్తించి పార్టీకి మరింత సేవ చేసేందుకు 2007లో ఎస్సీ మండల పార్టీ అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పచెప్పారు.2013 వరకు ఆయన ఈ పదవిలో కొనసాగారు.2014 నుంచి ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులుగా 2024 వరకు కొనసాగారు.2018 నుంచి మైలవరం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గా కూడా పనిచేశారు. 2022లో జి.కొండూరు జడ్పిటిసిగా బరిలో నిలిచి స్వల్ప మెజారిటీతో ప్రత్యర్థిపై ఓటమిపాలయ్యా రు. 2001 లో సర్పంచ్ గా ఎన్నికైన ఆయన గ్రామంలో దీర్ఘకాలిక సమస్యలను అనేకం పరిష్కరించి అన్ని వర్గాలప్రజలకు దగ్గరయ్యారు. గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాల మరియు అంగన్వాడీ కేంద్రం, ఎస్సీ కమ్యూనిటీ భవనాల అభివృద్ధిలో గరికపాటి భాగస్వామి అయ్యారు. మైలవరం నియోజకవర్గం స్థాయిలో గరికపాటి జయపాల్ సుపరిచితుడు.తాను జిల్లా ఎస్సీ ఉపాధ్యక్షుడిగా చేసిన సమయంలో దళితులకు ఏ సమస్య వచ్చినా పరిష్కరించడంలో తన వంతు కృషి చేశారన్న పేరు ఆయనకు ఉంది. ఇటు పార్టీలోనూ అటు సామాజిక వర్గంలోనూ గరికిపాటి జైపాల్ తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు.అనుభవం ఉన్న నేతగా గరికపాటి జయపాల్ గుర్తింపు తెచ్చుకున్నారు. 2022లో జడ్పిటిసి అభ్యర్థిగా పోటీచేసి జగన్ హవాలోనే స్వల్ప మెజారిటీతో ఓడిపోయిన తనకు ఈసారి ఎంపీపీ అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం కల్పించాలని జయపాల్ స్థానిక నేతలను అడిగినట్లు సమాచారం.దీనిపై కొందరు మండలస్థాయి నాయకులు,పలు గ్రామస్థాయి నాయకులు సానుకూల దృక్పథంతో ఉన్నారని, స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ కు విషయం తెలియజేస్తామని హామీ ఇచ్చినట్లు సమాచారం.ఎస్సీ సామాజిక వర్గంలో పట్టున్నా నేతగా, అలాగే ఆరు సంవత్సరాలు ఎస్సీ మండల పార్టీ అధ్యక్షుడిగా ఓసారి జడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేయటం వలన మండలంలో జయపాల్ ఓటర్లఅందరికీ దగ్గరయ్యారు. ఎంపీపీ అభ్యర్థిగా అవకాశం ఇస్తే ఈసారి ప్రజల సాను భూతితోనైనా గెలుస్తారనే నానుడి ఉంది.దీనిపై పార్టీ ఏ నిర్ణయం తీసుకుంటుందో,ఎవరికి అవకాశం కల్పిస్తుందో వేచి చూడాల్సిందే....

## జడ్పిటిసి వైసీపీ అభ్యర్థిగా బొర్రా రమేష్...



బంటుమిల్లి, అక్టోబర్ 19 వార్తా ప్రభ బంటుమిల్లి మండల జడ్పిటిసి వైసిపి అభ్యర్థిగా వైసీపీ సీనియర్ నాయకుడు అర్తమూరు మాజీ సర్పంచ్ బొర్రా రమేష్ ను నియమిస్తున్నట్లు పెడన నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జ్ ఉప్పాల రాము సోమవారం నాడు ప్రకటించారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం గల రమేష్ వైసీపీలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన బొర్రా రమేష్ మండలంలో ప్రతి గ్రామంలోనూ తనకంటూ ఒక కేడర్ ను ఏర్పరచుకున్నారు. అధికారులతో అన్ని పార్టీలలో ఉన్న రాజకీయ నాయకులతో రమేష్ కు మంచి సంబంధాలు ఉన్నాయి. జడ్పిటిసి గా రమేష్ విజయానికి నాయకులు కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని వైసిపి శ్రేణులకు ఉప్పాల రాము పిలుపునిచ్చారు.

# చెరువుల కబ్జాదారులపై ఉక్కుపాదం.. ఎంతటివారైనా ఉపేక్షించం!

- ● ఆక్రమణలకు గురైన చెరువులపై సమగ్ర సర్వే చేపట్టాలి ● రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులకు ఎమ్మెల్యే కూనంనేని ఆదేశాలు ● విద్యాభివృద్ధికి పెద్దపీట.. రూ.2 కోట్లతో ఆశ్రమ పాఠశాలలో నిర్మాణ పనులకు శంకుస్థాపన

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా । వార్తాప్రభ (ప్రతినిధి) । సుజాతనగర్:చెరువుల ఆక్రమణలపై ఉక్కుపాదం మోపుతామని, ప్రభుత్వ భూములు, సహజ జల వనరులను కబ్జా చేస్తే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు హెచ్చరించారు. నియోజకవర్గ పరిధిలో ఆక్రమణలకు గురైన చెరువులను గుర్తించేందుకు రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులు సంయుక్తంగా సమగ్ర సర్వే నిర్వహించి, నివేదిక సమర్పించాలని ఆదేశించారు.సుజాతనగర్ మండలంలోని సర్వారం--కోయగూడెం ఆశ్రమ ఉన్నత పాఠశాలలో రూ.2 కోట్ల నిధులతో నిర్మించనున్న వసతి గృహ భవనం (డార్మిటరీ బ్లాక్), వంటశాల భవనం (కిచెన్ షెడ్) నిర్మాణ పనులకు సోమవారం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు శంకుస్థాపన చేశారు. అనంతరం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ.. చెరువులు ప్రజలకు, రైతులకు జీవనాధారమని, అలాంటి సహజ జల వనరులను స్వార్థ ప్రయోజనాల కోసం ఆక్రమించుకోవడం సమంజసం కాదన్నారు.

**చెరువుల హద్దులు గుర్తించి.. ఆక్రమణలు తొలగించాలి** నియోజకవర్గంలోని చెరువుల భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఆక్రమణలకు గురైన ప్రాంతాలను గుర్తించాలని అధికారులకు సూచించారు. ప్రతి చెరువుకు స్పష్టమైన హద్దులు నిర్ణయించి, ఆక్రమణలను తొలగించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. చెరువుల పరిరక్షణలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే వారిపైనా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

**విద్యాభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం** నియోజకవర్గంలో విద్యాభివృద్ధి, విద్యావ్యాప్తికి పెద్దపీట వేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. సుజాతనగర్ మండలానికి ఇంటర్ వరకు



విద్య అందించే తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను మంజూరు చేయించిన విషయాన్ని గుర్తుచేశారు.సర్వారం--కోయగూడెం ఆశ్రమ ఉన్నత పాఠశాలలో చేపట్టనున్న నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో వేగంగా పూర్తి చేసి, విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా, కొత్తగూడెం నగరపాలక సంస్థ మేయర్ మూడ్ గణేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ లాల్ సింగ్, సొసైటీ చైర్మన్ మండే హన్మంతరావు, తహసీల్దార్ కృష్ణ ప్రసాద్, ఎంపీడీవో భారతి, ఐటీడీఏ ఈఈ మధుకర్, ఏఈ శ్రీకాంత్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శంకర్, సర్పంచ్ రామనాథం, నాయకులు భూక్య దస్రు, సీపీఐ మిత్రపక్షాల నాయకులు కోమరి హన్మంతరావు, జక్కుల రాములు, ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డిగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలో పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఏసీపీ పి. రామచంద్రరావు



రెడ్డిగూడెం అక్టోబర్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)ఎన్టీఆర్ పోలీస్ కమిషనర్ ఆదేశాలు, రూరల్ డీసీపీ సూచనల మేరకు, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించేందుకు చేపడుతున్న ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా ఈరోజు మైలవరం ఏసీపీ పి. రామచంద్రరావు రెడ్డిగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. మైలవరం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కొత్తూరి కిషోర్ బాబు, రెడ్డిగూడెం ఎస్ఐ శ్రీనులతో కలిసి పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల పరిసరాలు, రాకపోకల మార్గాలు, ప్రవేశ--నిష్క్రమణ ద్వారాలు, ప్రహరీలు, పోలీసు బందోబస్తు ఏర్పాటుకు అనువైన ప్రదేశాలను పరిశీలించారు. ఓటర్ల రాకపోకలకు ఆటంకాలు లేకుండా తీసుకోవాల్సిన చర్యలు, పోలింగ్ సమయంలో రద్దీ నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించిన అంశాలపై సమీక్షించారు. గత ఎన్నికల సందర్భంగా జరిగిన ఘటనలు, స్థానిక వివాదాలు, సమస్యాత్మక పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని పోలింగ్ కేంద్రాల వారీగా భద్రతా అవసరాలను అంచనా వేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల కదలికలపై నిఘా ఉంచాలని, వివాదాలకు అవకాశం ఉన్న అంశాలను ముందుగానే గుర్తించి చట్టప్రకారం నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. పోలీసు అధికారులు, ఎన్నికల సిబ్బంది పరస్పర సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.నామినేషన్ల దాఖలు నుంచి ప్రచారం, పోలింగ్, ఓట్ల లెక్కింపు వరకు ప్రతి దశలోనూ అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, కార్యకర్తలు ఎన్నికల నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఏసీపీ గారు స్పష్టం చేశారు. బెదిరింపులు, ప్రలోభాలు, ఘర్షణలు, విద్వేషాలను రెచ్చగొట్టే ప్రచారం, సామాజిక మాధ్యమాల్లో తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయడం వంటి చర్యలకు పాల్పడితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రజలు ఎలాంటి భయాందోళనలకు లోనుకాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా భద్రతా ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామాల్లో అనుమానాస్పద కదలికలు, బెదిరింపులు లేదా ఎన్నికలకు సంబంధించిన అవాంఛనీయ ఘటనలు దృష్టికి వస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ప్రశాంత ఎన్నికల నిర్వహణకు ప్రజలు, అభ్యర్థులు, అన్ని వర్గాల వారు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేసారు.

# ప్రతి స్త్రీ శక్తి స్వరూపమే

## -వేద పండితులు తమ్మర శివరామకృష్ణ శాస్త్రి.....





పెనుగంచిప్రోలు - అక్టోబర్ 19 ( వార్త ప్రభ ) పెనుగంచిప్రోలు మండలంలోని తోటచర్ల సొసైటీ సెంటర్లో బాల గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గామాత మండపం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించుచున్నారు .ఈ సందర్భంగా వేద పండితులు తమ్మర శివరామకృష్ణ శాస్త్రి వేద మంత్రోచ్చారణల మధ్య సోమవారం కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో మహిళలు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధతో కుంకుమ పూజలు చేశారు. సొసైటీ అధ్యక్షులు వేముల వెంకటేశ్వరరావు, దుర్గ దంపతులు చిన్నారులకు పలకలు ,నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ప్రత్యేకంగా అలంకరించిన అమ్మవారి సుందర రూపాన్ని భక్తులను విశేషంగా ఆ కొట్టుకుంటుంది. భక్తులు తన్మయ లై కోలాటాలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది లు కలపకుండా కమిటీ వారు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు .ఈ సందర్భంగా శివరామకృష్ణ శాస్త్రి మాట్లాడుతూ, అమ్మవారిని కుంకుమతో ఆరాధించడం వల్ల కుంకుమ సౌభాగ్యానికి గుర్తు అన్నారు . సుమంగళి అయిన స్త్రీలు నిరంతర సౌభాగ్యాన్ని కోరుకునే దీర్ఘ సుమంగళిగా ఉండాలని ఆకాంక్షించి ఆ అనుగ్రహాన్ని ప్రసాదించమని ఆ అమ్మవారిని కుంకుమతో పూజించడం అనేది సంప్రదాయమన్నారు. మహిళలు కుంకుమ పూజ చేస్తే సౌభాగ్యం, సుమంగళత్వం, కుటుంబ క్షేమం కలుగుతాయి అన్నారు. ధైర్యం ,భయాలు, శత్రు బాధలు దొరుకుతాయని, ఇంట్లో శాంతి ,ఐశ్వర్యం, శుభం, ఆరోగ్యం కలుగుతాయి అన్నారు. కుంకుమ పూజను పిల్లలు చేస్తే అమ్మవారు అమితంగా ఆనంద పడుతుందన్నారు. మగవారు చేస్తే వీడు నా బిడ్డ అని ఆశ్వీధిస్తుందన్నారు. స్త్రీలు చేస్తే వారిలో తన రూపాన్ని చూసుకుంటుందన్నారు. ఆడవారు కుంకుమ పూజ చేస్తూ, లలిత సహస్రనామం పారాయణం చేస్తున్న సమయంలో అమ్మవారు వారిలో తన రూపాన్ని చూసుకుంటుందని, వసి న్యాది దేవతలకు లలిత రహస్య సహస్రనామం చెప్పమని ఆజ్ఞాపించినప్పుడు అమ్మవారు వారితో పలికేది మీరైనా మీలో ఉండి పలికించేది నేనే అని చెప్పారన్నారు అమ్మవారి రూపం గాని రూపాన్ని అమ్మవారు భావించగానే నీ పాపాలన్నీ నశించిపోతా యని, దేహం ,మనసు పవిత్రం అవుతుంది .సత్ప్రవర్తన తో ఉంటే దేవి ఉపాసన చేసే ప్రతి స్త్రీ అమ్మవారి స్వరూపాలే ప్రతి స్త్రీ కూడా శక్తి స్వరూపమే అన్నారు .అమ్మవారి నవరాత్రులుగా శ్రీ చక్ర ముందు కూర్చుని ఏ తల్లి అయినా కుంకుమార్చన చేస్తే ఎన్ని జన్మలకు కూడా పూర్ణంగా మూడు తరాలు చూసి హాయిగా పదిమంది చేత నిండు ముత్తయిదువుగా అనిపించుకుంటుందని అన్నారు ..అమ్మవారి వర్ణనే కుంకుమ వర్ణం .ఎర్రని రంగు చైతన్యానికి ప్రతీక అని ,మనలో జడత్వం పోయి చైతన్యం రావాలంటే అమ్మవారి అనుగ్రహం కావాలన్నారు. అందుకు కుంకు కుంకుమ పూజ దోహదం చేస్తుందన్నారు. ఎర్రని రంగు త్యాగానికి ప్రతీక. మనలో ఉన్న దుష్ట సంస్కారాలు తొలగిపోయి పవిత్రమైన భావనలు కలిగి త్యాగమైన జీవనం గడిపే త్యాగమయమైన జీవనం గడిపే సంస్కారం మనకు రావడానికి కుంకుమ పూజ దోహదం చేస్తుందన్నారు. కుంకుమలోని ఎర్రని రంగు కేవలం త్యాగానికి ,చైతన్యానికి మాత్రమే కాక అనురాగానికి, ఆర్ద్రతకు చిహ్నం అన్నారు. సంఘం అంతా శాంతియుత సహజీవనాన్ని గడిపి ఒకరిపై ఒకరు స్వార్థాలు , ద్వేషం లేకుండా అందరూ కలిసిమెలిసి ఆనందంగా ఉంటే ఈ ప్రపంచమే స్వర్గమయం అవుతుందన్నారు. అటువంటిది కనుకనే ప్రతివారు కుంకుమ పూజ చేయాలన్నారు. ఇంతటి మహోత్తర కార్యక్రమాన్ని నిర్వహించిన బాల గణేష్ ఉత్సవ కమిటీ వారిని భక్తులు ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం కమిటీ వారు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు...

## పూర్వ విద్యార్థిని మనవరాలుకు ఆశీస్సులు అందించిన తోటి విద్యార్థులు



విస్సన్నపేట అక్టోబర్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)స్థానిక మండల కేంద్రంలో జిల్లా పరిషత్ హై స్కూల్ నందు 19 81- 82 సంవత్సరపు 10వ తరగతి విద్యార్థిని ఎన్ వాణిశ్రీ మనవరాలు అన్నప్రాసన కార్యక్రమానికి అలనాటి విద్యార్థులు ఆశీస్సులు అందించేందుకు తరలి రావడం జరిగింది. మరిన్ని వివరాల లోకి వెళితే 45 సంవత్సరాల క్రితం పదవ తరగతి చదువుకున్న విద్యార్థిని విద్యార్థులు ఆనాటి నుండి ఈనాటి వరకు స్నేహ బంధంతో అన్ని కార్యక్రమాలకు హాజరు కావడం అమర స్నేహంగా చెప్పుకోవచ్చు అని సర్వత్ర అనుకుంటున్నారు.

## బతుకమ్మకు పూజా కార్యక్రమాలు నిర్వహించిన ఆర్యవైశ్య సుహాసినిలు



విస్సన్నపేట అక్టోబర్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)స్థానిక కేఎంఆర్ ఆర్యవైశ్య కళ్యాణ మండప ంలో బతుకమ్మ పూజా కార్యక్రమాలను ఆర్యవైశ్య సామాజిక వర్గ ఆడప డుచులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రంగురంగుల పూలతో భక్తిశ్రద్ధలతో బతుకమ్మలను తయారుచేసి బతుకమ్మ పాటలతో కోలాట నృత్యాలను వారు నిర్వహించారు.

## పండుగ సాయన్న జీవితం ఆదర్శప్రాయం..

**-ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి నీలం దుర్గేష్..**



తొర్రూరు అక్టోబర్ 19 (వార్తాప్రభ): పేదల ఆరాధ్య దైవం పండుగ సాయన్న అని,ఆయన జీవితం అందరికీ ఆదర్శప్రాయమని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి నీలం దుర్గేష్ ముదిరాజ్ అన్నారు. సోమవారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నవాబ్‌కు కొమ్ముకాసే భూస్వాముల పెత్తందారితనానికి,దోపిడీకి, అణిచివేతకు,ప్రజలమీద చేస్తున్న దాడులకు వ్యతిరే కంగా పోరాడిన మహనీయుడు పండుగ సాయన్న అని గుర్తు చేశారు.పేదలకోసం పోరాడిని యోధుడు పండుగ సాయన్న అని పేర్కొన్నారు.పెత్తందారులు, భూస్వాముల దౌరర్జన్యాలు, దోపిడీలకు వ్యతిరేకంగా పోరాడి పేద ప్రజలకు అండగా నిలబడ్డారని కొనియాడారు. వందేళ్లకు పైగా సాయన్న చరిత్రను ఉమ్మడి రాష్ట్రంలో తొక్కేశారని చెప్పారు. ఆ వీరుని ఖ్యాతిని మరింతగా పెంచే బాధ్యత మనపై ఉందన్నారు. ధనవంతులతో పోరాడి, పేదలకు సాయం చేసిన సాయన్నను స్మరించుకోవటం గర్వంగా ఉందన్నారు. ముదిరాజ్ ముద్దుబిడ్డ పండుగ సాయన్న చరిత్రను భావితరాలకు తెలియ చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. 22న సాయన్న జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరపడం అభినందనీయమన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు చిల్లా సహదేవ్,జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల చీఫ్ ప్రమోటర్ కొత్తూరు రమేష్ ముదిరాజ్, ముదిరాజ్ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి అలువాల సోమయ్య,జిల్లా నాయకులు కొండ వెంకన్న,శీలం సత్యనారాయణ,మండల ప్రధాన కార్యదర్శి చంద్రమూర్తి, మండల కార్యదర్శి పులిగుజ్జ మహేష్ ముదిరాజ్,నాయకులు గువ్వ రాము తదితరులు పాల్గొన్నారు.

# హాయత్ నగర్ ప్రజలకు దసరా శుభాకాంక్షలు

**-మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి.**



ఎల్బీనగర్/వార్తప్రభ(అక్టోబర్ 19):విజయదశమి పర్వదినం సందర్భంగా మాజీ కార్పొరేటర్ హయత్ నగర్ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. దసరా పండుగ తెలంగాణ సాంస్కృతిక జీవన విధానంలో ప్రత్యేక స్థానం కలిగి ఉందన్నారు. కుటుంబ సభ్యులంతా కలిసి జరుపుకునే ఈ పండుగ ప్రజల ఐక్యతకు నిదర్శనమని పేర్కొన్నారు. జమ్మి ఆకుతో అలాయ్ బలాయ్ తీసుకోవడం, పాలపిట్ట దర్శనం తెలంగాణ ప్రత్యేకత అని అన్నారు. రాష్ట్రానికి నిత్య విజయాలు సిద్ధించాలని శ్రీ దుర్గామాతను ప్రార్థించారు.

## తెలంగాణ సాంస్కృతి, సాంప్రదాయాలకు ప్రత్యేక బతుకమ్మ, దసరా పండుగలు

**-బిజెపి ఇంచార్జ్ రవి కుమార్ యాదవ్.**

**బిజెపి మహిళా మోర్చా నాయకురాళ్లకు,కార్యకర్తలకు చీరలు పంపిణీ చేసిన రవికుమార్ యాదవ్.**





శేరిలింగంపల్లి,అక్టోబర్ 19 (వార్తాప్రభ):శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని మజీద్‌బండ బీజేపీ కార్యాలయంలో విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని మహిళా మోర్చా నాయకురాళ్లు, కార్యకర్తలకు బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి రవికుమార్ యాదవ్ చీరలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా, బతుకమ్మ పండుగలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి క్షేత్రస్థాయిలో నిరంతరం కృషి చేస్తున్న మహిళా కార్యకర్తల సేవలు అభినందనీయమన్నారు.పండుగ వేళ వారితో సంతోషాలను పంచుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. నియోజకవర్గ ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి పద్మ, కాంటెస్టెడ్ కార్పొరేటర్ అభ్యర్థి అనూష యాదవ్, నాయకురాళ్లు వినయ, శారద, మహేశ్వరి, శోభ, సరోజ, విజయలక్ష్మి, నాయకులు మహేష్ యాదవ్, ప్రసాద్ రెడ్డి, వివిధ డివిజన్ల అధ్యక్షులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీ జడ్పిటిసి అభ్యర్థిగా పులగం సుబ్రహ్మణ్యం..



కృత్తివెన్ను, అక్టోబర్ 19వార్తా ప్రభ స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా కృత్తివెన్ను జడ్పిటిసి అభ్యర్థిగా పులగం సుబ్రహ్మణ్యం, ఎంపిపి అభ్యర్థిగా పెదసింగు నాగబాల జ్యోతి ను వైసిపి అభ్యర్థులుగా పెడన నియోజకవర్గ ఇన్చార్జ్ ఉప్పాల రాము ప్రకటించారు. జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల్లో పార్టీ విజయానికి నాయకులు కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని పార్టీ శ్రేణులకు ఉప్పల రాము పిలుపునిచ్చారు...

# కూటమి నాయకులు సమన్వయంతో చర్చించుకుని మేయర్ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తాం..

**--రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్**



ఏలూరు, అక్టోబర్ 19 (వార్తాప్రభ) : ఏలూరు కార్పొరేషన్ లో జనసేన పార్టీ తరఫున రెడ్డి అప్పలనాయుడు ఎంపికకు కూటమి నాయకుల సమన్వయంతో చర్చించుకుని బలపరిచి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఏలూరు నగరంలో ఈరోజు నాదెండ్ల మనోహర్ విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ ఏలూరు జిల్లాలోని వివిధ అభివృద్ధి పనులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ ఇలా సహకారంతో ముందడుగు వేస్తున్నామని దీని ద్వారానే ప్రస్తుతం ఏలూరు జిల్లా ఐదవ స్థానంలో ఉందన్నారు. ఈ స్థానాన్ని మూడుకు తీసుకొచ్చే విధంగా అందరు సహకారం తీసుకుంటున్నామని తెలిపారు. కూటమి నాయకుల మధ్య జనసేన పొరపాట్లు జరిగినప్పటికీ అన్నీ సరిచేసుకొని ముందుకు వెళ్తున్నామని తెలిపారు. జిల్లాలో 22 ఏ భూముల విషయంలో కానీ పోలవరం ప్రాజెక్టు విషయంలో కానీ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు అడుగులు వేస్తున్నామన్నారు. ఏలూరు నగర మేయర్ గా రెడ్డి అప్పలనాయుడును అందరు సహకారంతో గెలిపించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఏలూరు శాసనసభ్యులు బడేటి చంటి మాట్లాడుతూ ఏలూరు నగరంలో పార్టీల మధ్య ఏర్పడిన అభిప్రాయ భేదాలు సరి చేసుకుంటూ కూటమి నాయకుల సహకారంతో కార్పొరేషన్ కి చెందిన మేయర్ అభ్యర్థిని, 62 డివిజన్లో కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని స్పష్టం చేశారు.

# డ్రగ్స్ మాఫియాతో మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడికి లింకులు

**● అతని అనుచరులు జాగ్రత్తగా ఉండాలని ఎమ్మెల్యే వనమాడి విజ్ఞప్తి**



కాకినాడ,అక్టోబర్ 19 (వార్తాప్రభ) : గంజాయి డ్రగ్స్ మాఫియా వంటి వ్యవహారాలతో కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డికి సంబంధాలు ఉన్నాయని అతని అనుచరులు జాగ్రత్తగా ఉండాలని అందులో మీకు సంబంధం లేకపోయినా మీరు ఇరుక్కుపోతారని ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) విజ్ఞప్తి చేశారు. ద్వారంపూడికి 2021 నుంచే గంజాయి, డ్రగ్స్ మాఫియా వంటి వ్యాపారాలు సాగుతున్నాయని అతను ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో సుమారు నెలరోజుల పాటు ఎక్కడికి వెళ్ళిపోయారో ఎవరికి చెప్పలేదని అన్నారు తాము వివిధ కోణాల్లో విచారించగా ఆఫ్రికా ఖండంలోని ఐవరీ కోస్టులో డ్రగ్స్ వ్యాపారాలు సాగిస్తున్నాడని విషయాన్ని నాడు చెప్పినట్లు ఆయన గుర్తు చేశారు. సోమవారం కాకినాడలోని టీడీపీ జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరులతో సమావేశం నిర్వహించి ద్వారంపూడి మాఫియాతో ఉన్న సంబంధాలను ఎమ్మెల్యే వనమాడి తెలియజేశారు. ద్వారంపూడి అతి ముఖ్య అనుచరుడు వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు, మాజీ కార్పొరేటర్ రోకళ్ల సత్యనారాయణ డ్రగ్స్ తరలిస్తుండగా కేరళలోని విమానాశ్రయంలో పట్టుకున్నారని చెప్పారు. ద్వారంపూడి ఐవరీ కోస్టులో డ్రగ్స్ వ్యాపారం చేస్తున్నాడని తాము ప్రతిపక్షం ఉండగా చెప్పామన్నారు. అప్పుడు ద్వారంపూడి అనుచరులు కాకినాడలో ఉన్న టీడీపీ కార్యాలయంపై దాడి చేసిన సంగతిని ఆయన గుర్తు చేశారు. ద్వారంపూడి డ్రగ్స్, గంజాయి కూడా వ్యాపారాలు చేసి కాకినాడ నగర, పరిసరాల్లో ఉన్న యువత వినాశనానికి కారణమయ్యారన్నారు. గంజాయిని డంపింగ్ యార్డ్లో ఉంచి సరఫరా చేశారని చెప్పారు. టీడీపీ హయాంలో కాకినాడను గంజాయి, డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాలను అరికట్టి స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేస్తే తర్వాత అధికారం కోల్పోవడంతో ఆ అభివృద్ధి పనులు చేపట్టలేకపోయామన్నారు. ఆ పనులు ద్వారంపూడి పూర్తి చేయకపోగా డ్రగ్స్ వ్యాపారం పైనే అధిక దృష్టి సారించేవారని కొండబాబు చెప్పారు. ద్వారంపూడి అనుచరులు , అతనికి ఓట్లు వేసిన ప్రజలు విజ్ఞతతో ఆలోచించి దూరంగా ఉండాలని ఎమ్మెల్యే కొండబాబు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కాకినాడ సిటీ మార్కెట్ కమిటీ చైర్మన్ బచ్చు శేఖర్, కాకినాడ సిటీ టీడీపీ నగర అధ్యక్షుడు మల్లిపూడి వీరు, టీడీపీ నగర ప్రధాన కార్యదర్శి తుమ్మల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తాచాటాలి - మాజీ జడ్పీటీసీ మందా జక్రధరరావు

**● కందులపాడు లో వైసీపీ కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించిన జక్రి**



జి.కొండూరు,అక్టోబర్ 19 (వార్తాప్రభ) : గత వైసీపీ ప్రభుత్వంలో సాధించిన విజయాలను స్పూర్తిగా తీసుకొని మరోసారి స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తాచాటాలని జి. కొండూరు మండల మాజీ జడ్పిటిసి,వైసీపీ మాజీ మండల పార్టీ అధ్యక్షులు మందా జక్రధరరావు (జక్రి) పార్టీ నాయకులకు,కార్యకర్తలకు పిలుపుని చ్చారు.మాజీ మంత్రి, వైసీపీ మైలవరం నియోజకవర్గ సమన్వయకర్త జోగి రమేష్ పిలుపుమేరకు జి.కొండూరు మండలంలోని కందులపాడు గ్రామంలో ఆ పార్టీ కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్ర మానికి కందులపాడు, చేగిరెడ్డిపాడు,హవేలి ముత్యాలంపాడు,ఆత్కూరు గ్రామాల నుంచి పలువురు గ్రామ పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.ఈ సందర్భంగా జక్రి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో కచ్చితం గా విజయం సాధించేందుకు ప్రతి ఒక్క కార్యకర్త, నాయకులు కృషి చేయాలని కోరారు.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఫ్యాన్ గుర్తుపై ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికలు జరుగుతాయనీ,మళ్ళీ మన సత్తా ఏమిటో మరోసారి చూపించి జి.కొండూరు మండలంలో వైసీపీ జెండా రెపరెపలాడించాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశం అనంతరం ఆత్మీయ విందు ఏర్పాటు చేశారు.

# ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణపై స్పెషల్ ఆఫీసర్ సమీక్ష



ఆగిరిపల్లి,అక్టోబర్ 19 (వార్తాప్రభ) : స్థానిక ఎంపీడీవో కార్యాలయం లో మండల స్థాయి అధికారులతో స్పెషల్ ఆఫీసర్, జిల్లా పౌరసరఫరాల అధికారి ఈ.బి. విలియమ్స్ సమావేశమయ్యారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు, వివిధ శాఖల అధికారుల సమన్వయం, ఎన్నికల విధుల నిర్వహణ తదితర అంశాలపై చర్చించారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగేలా అధికారులు ముందస్తు ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్డీడీఓ అబ్దుల్ సలాం, ఎమ్మార్వోతో పివిఎన్ ప్రసాద్ , పంచాయతీ సెక్రెటరీ,పాటు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# మోగిన ఎంపిటిసి,జెడ్పిటిసి ఎన్నికల సైరన్

- **ఈ నెల 21 నుంచి 23 వరకు నామినేషన్ల స్వీకరణ.**
- **ఈ నెల 24న నామినేషన్ల పరిశీలన**
- **ఈ నెల 27 వరకు ఉపసంహరణకు అవకాశం**
- **నవంబర్ 3న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల పోలింగ్.నవంబర్ 5న ఓట్ల లెక్కింపు**
- **అభ్యర్థుల వేటలో టీడీపీ,వైసీపీ,జనసేన పార్టీల నేతలు**

జి.కొండూరు,అక్టోబర్ 19 (వార్తాప్రభ) : ఎంపిటిసి,జెడ్పిటిసి ఎన్నికల సైరన్ మోగింది.ఎంపిటిసి,జెడ్పిటిసి ఎన్నికల నోటిఫికేషన్ రానేవచ్చింది.ఎంపిటిసి,జెడ్పిటిసి స్థానాలకు పోటీచేసే అభ్యర్థులు ఈ నెల 21 నుంచి 23 వ తేదీ వరకు నామినేషన్లు దాఖలు చేయాల్సి ఉంటుందనీ,ఈ నెల 24న నామినేషన్ల పరిశీలన,ఈ నెల 27 వరకు ఉపసంహరణకు అవకాశం ఉందని,నవంబర్ 3న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ జరుగుతుందని, నవంబర్ 5న ఓట్ల లెక్కింపు జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సోమవారం ఎన్నికల షెడ్యూల్ ను విడుదల చేసింది.మరోవైపు టీడీపీ,వైసీపీ,జనసేన పార్టీల నేతలు అభ్యర్థుల వేటలో ఉన్నారు.ఈసారి జి. కొండూరు మండల పరిషత్ లో టీడీపీ జెండా ఎగరవేయాలన్న పట్టుదలతో ఉన్నారు.ఎట్టి పరిస్థితుల్లో టీడీపీ కి మండల పరిషత్తు వెళ్ళనిచ్చేది లేదని వైసీపీ నాయకులు పాములు కదుపుతున్నారు. వివిధ గ్రామాల నుంచి ఎంపిపి స్థానానికి పోటీ చేసేందుకు తెదేపా ఆశావాహులు ఎమ్మెల్యే వద్దకు క్యూ కదుతున్నారు.వైసీపీ తరపున ఎంపీపీ స్థానానికి ఇప్పటివరకు ఎవరు బయటపడటం లేదు. ఎంపీటీసీ, జడ్పిటిసి అభ్యర్థుల ఎంపికకు ఇంకా ఒక రోజే టైముంది. ఎవరు సీటు తెచ్చుకుంటారో వేచి చూడాల్సిందే.

# కొండలమ్మ సన్నిధిలో ప్రముఖులకు సన్మానం....



గుడ్లవల్లేరు,అక్టోబర్ 19 (వార్తాప్రభ) : దసరా నవరాత్రులను పురస్కరించుకుని వేమవరం శ్రీ కొండలమ్మ అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులను సన్మానించారు. హైకోర్టు న్యాయమూర్తి మహేశ్వరరావు దంపతులు, ప్రముఖ సినీ నిర్మాత, చిరంజీవి క్రియేషన్స్ అధినేత చల్లపల్లి అమర్ ప్రసాదును ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ ఈడే వెంకట విష్ణు మోహనరావు(మోహన్), ఈఓ ఆకుల కొండలరావు, ధర్మకర్తలు సన్మానించి అమ్మవారి చిత్ర పటాలతో పాటు లడ్డూ ప్రసాదాలను అందించారు. కార్యక్రమంలో ధర్మకర్తలు కల్లేపల్లి సుగుణ శేఖర్, పెన్నేరు శేఖర్ వడ్లమూడి రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# నిడమర్రు లో కష్టాలు తీర్చండి మహాప్రభు



కృత్తివెన్ను,అక్టోబర్ 19 (వార్తాప్రభ) : కృత్తివెన్ను మండలం నిడమర్రు హరిజనవాడ లో నెల రోజులుగా ఇబ్బందులు పడుతున్నారు పెద్ద గొల్లపాలెం నుండి ట్యాంకర్ ను రు 1500 కనుగోలు చేసి ఒక్కొక్క టిన్ను కొనుగోలు చేస్తున్నామని వాపోతున్నారు సముద్రం తీరప్రాంతం కావడంతో ఇతర ఇతర అవసరాలకు కూడా మంచినీరు దొరకడం లేదని అధికారులకు పలుసార్లు విన్నవించుకున్న స్పందన లేదని వెంటనే తాగు నీరు సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు

# నూజివీడు మున్సిపల్ ఎన్నికల్లో కూటమి చైర్మన్ అభ్యర్థి బర్రె ఇళయరాజా నామినేషన్..

**● మున్సిపల్ ఎన్నికలు నామినేషన్ల ముగింపు ప్రక్రియ భారీ బైక్ ర్యాలీలో పాల్గొని ఉత్సాహం నింపిన మంత్రి కొలుసు పార్థసారథి.**



నూజివీడు,అక్టోబర్ 19 (వార్తాప్రభ) : నూజివీడులో మున్సిపాలిటీ నామినేషన్లు ఆఖరి ఘట్టం సందర్భంగా మంత్రి పార్థసారథి క్యాంపు కార్యాలయం నుండి మున్సిపల్ కార్యాలయం వరకు భారీ బైక్ ర్యాలీలో రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పాల్గొని ఉత్సాహాన్ని నింపారు. కూటమి పార్టీ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి బర్రె ఇళయరాజా, పోటీలో మిగిలిన అభ్యర్థులు నామినేషన్లు దాఖలు కార్యక్రమంలో పాల్గొని, అభ్యర్థులకు మంత్రి కొలుసు పార్థసారథి శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. నూజివీడు పట్టణం పండుగవాతావరణంలో డీజే డప్పులతో బాణాసంచా కాంతులు, బాజాభజంత్రీలు, పసుపు జెండాలతో రెప,రెపలతో భారీర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ రెండున్నర ఏళ్లలో నూజివీడు మున్సిపాలిటీ 42 వేలు జనాభాకు రూ 88.46 కోట్లతో పనులు వేగంగా జరుగుచున్నాయని, కొన్ని పనులు పూర్తయ్యాయని అన్నారు. రూ 155 కోట్లతో ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దుటకు ప్రపోజల్స్ పంపించడం జరిగిందని తెలిపారు. మున్సిపాలిటీలో అన్ని సీట్లు కైవసం చేసుకుని రికార్డులు స్థాయి లో మెజార్టీలు సాధించాలని, అందుకుఅనుగుణంగా రెండున్నర ఏళ్ళలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు, గత ప్రభుత్వం వైఫల్యాలు డోరు టూ డోరు ప్రచారాన్ని మరింత విస్తృతం చెయ్యాలని అన్నారు. నామినేషన్లు అంటే తెల్లకాగితం బ్లూ సీరా కాదని ప్రజలకు మంచి సేవలు అందిస్తామని మనస్సాక్షి అంగీకార పత్రం అని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మాఅందరికీ ఉద్బోధ చేశారని అన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని, పట్టణ సమగ్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమవంతు కృషిచెయ్యాలని పిలుపునిచ్చారు. ప్రజాసేవే లక్ష్యంగా మున్సిపల్ ఎన్నికలు బరిలో దిగుతున్న అభ్యర్థులను ప్రజలు భారీ మెజారిటీతో ఆశీర్వదించాలని కోరారు. ప్రజాసంక్షేమమే లక్ష్యంగా పట్టణాలు సర్వతో ముఖాభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. ప్రజలు ఆశీస్సులతో కూటమి అభ్యర్థులు భారీ మెజారిటీతో విజయం సాధించబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. కార్యకర్తలు, అభిమానులే పార్టీకిబలం అని, ఎండను సైతం లెక్కచేయకుండా తరలి వచ్చిన కార్యకర్తలు, నాయకులు ఉత్సాహం చూస్తుంటే విజయం ఖాయమని స్పష్ట మవుతోందని పేర్కొన్నారు. అభివృద్ధికి, సంక్షేమానికి పట్టం కట్టాలని వార్డుల్లో మౌళిక వసతులు కల్పన, పారదర్శక పాలన అందించేందుకు అన్ని వర్గాలు ప్రజలు కూటమిపార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని మంత్రి కొలుసు పార్థసారథి కోరారు. ఈ కార్యక్రమంలో ఏపి అగ్రికల్చర్ మిషన్ వైస్-చైర్మన్, నూజివీడు నియోజకవర్గ పరిశీలకులు మర్రిరెడ్డి శ్రీనివాసరెడ్డి, తెలుగుదేశం పార్టీ యువనాయకులు నితిన్ సాయి కన్స్ట్రక్షన్ అధినేత, మంత్రి తనయులు కొలుసు నితిన్ కృష్ణ. కూటమి చైర్మన్ అభ్యర్థి బర్రె ఇళయరాజా, కూటమిపార్టీ పోటీలో ఉన్న అభ్యర్థులు, కూటమి నాయకులు, పట్టణ ప్రముఖులు, పార్టీలు ముఖ్య నాయకులు, వార్డు వివిధ స్థాయీ నాయకులు, కార్యకర్తలు, పార్టీవీరాభిమానులు, స్థానిక ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# స్వేచ్ఛాయుత ఎన్నికల నిర్వహణలో భాగస్వాములుకండి

**● స్థానిక సంస్థల ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరంగా చర్యలు : జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ**



విజయవాడ,అక్టోబర్ 19 (వార్తాప్రభ) : ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉన్నందున రాజకీయ పార్టీలు, అభ్యర్థులు నిబంధనలను కచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డా.జి.లక్ష్మీశ స్పష్టం చేశారు. జిల్లా కలెక్టరేట్లోని ఏవీఎస్ రెడ్డి సమావేశ మందిరంలో సోమవారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆయన సమావేశమయ్యారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రవర్తనా నియమావళి, ఎన్నికల వ్యయ పరిమితులు, లెక్కల నమోదు, ప్రచార మాధ్యమాల ద్వారా చేసే ఖర్చుల నిబంధనలను ఈ సందర్భంగా సమగ్రంగా వివరించారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు ఉంటాయన్నారు. శాంతియుతంగా, పారదర్శక వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను పూర్తి చేసేందుకు జిల్లా యంత్రాంగం అన్ని ముందస్తు చర్యలు చేపట్టిందన్నారు. స్వేచ్ఛాయుత ఎన్నికల నిర్వహణకు రాజకీయ పార్టీలు, ప్రజాప్రతినిధులు, ఓటర్లు ఎన్నికల యంత్రాంగానికి పూర్తిస్థాయిలో సహకరించాలన్నారు. కులం, మతం, భాష లేదా ప్రాంతం ప్రాతిపదికన ఓట్లు అడగడం తీవ్రమైన నేరంగా పరిగణించబడుతుందన్నారు. వర్గాలు లేదా మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడానికి వీల్లేదని నష్టం చేశారు. ప్రత్యర్థి అభ్యర్థుల వ్యక్తిగత జీవితాలపై అసత్య ఆరోపణలు, దూషణలకు పాల్పడకూడదన్నారు. అధికారుల ముందస్తు అనుమతి లేకుండా ఫ్లెక్సీలు, బ్యానర్లు, కటౌట్లు ఏర్పాటు చేస్తే కేసులు నమోదు చేస్తారని తెలిపారు. ప్రైవేటు భవనాలు, స్థలాల్లో ప్రచార సామగ్రి ఏర్పాటుకు యజమాని లిఖితపూర్వక అనుమతి పత్రం తప్పనిసరని, దీనిపై ఎన్నికల అధికారులకు ముందస్తు సమాచారం ఇవ్వాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన ప్రచార సామగ్రిని వెంటనే తొలగించడంతో పాటు బాధ్యులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ వాహనాలు, నిధులను ఎన్నికల ప్రచారానికి ఉపయోగించడంపై పూర్తి నిషేధం అమలులో ఉంటుందన్నారు. ప్రభుత్వ లేదా ఎయిడెడ్ విద్యాసంస్థల భవనాలు, ప్రాంగణాలను ఎన్నికల ప్రచారాలకు వినియోగించరాదన్నారు. బహిరంగ సభలు, లౌడ్ స్పీకర్ల వేళలు, బహిరంగ సభలు, నిరసన ప్రదర్శనలు, ర్యాలీలు, ఊరేగింపులు నిర్వహించడానికి ఎన్నికల అధికారుల నుంచి ముందస్తు అనుమతి తప్పనిసరని తెలిపారు. అనుమతి పొందిన లౌడ్ స్పీకర్లను కేవలం ఉదయం 6:00 గంటల నుండి రాత్రి 10:00 గంటల మధ్య మాత్రమే ఉపయోగించాలన్నారు. రాత్రి 10:00 గంటల తర్వాత మైకుల వినియోగం నిషిద్ధం అన్నారు. ఓటర్లను ప్రభావితం చేసేందుకు నగదు, మద్యం, బహుమతులు లేదా ఇతర వస్తువుల పంపిణీకి పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటారన్నారు. ప్రలోభాల నిరోధానికి జిల్లా వ్యాప్తంగా నిఘా బృందాలు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తాయన్నారు.

**ఎన్నికల వ్యయ పరిమితులు -- లెక్కల నమోదు..** అభ్యర్థులు రోజువారీ ప్రచార వ్యయ రికార్డులను పక్కాగా నమోదు చేస్తూ, ఎన్నికల కమిషన్ నిర్ణయించిన పరిమితికి లోబడి మాత్రమే ఖర్చు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ అభ్యర్థి ఖర్చు పరిమితి రూ. 25 లక్షలు, వార్డు మెంబర్ ఖర్చు పరిమితి రూ.10 లక్షలు, మున్సిపాలిటీలు చైర్పర్సన్ ఖర్చు పరిమితి: రూ. 20 లక్షలు, వార్డు మెంబర్ ఖర్చు పరిమితి రూ.7.50 లక్షలు, నగర పంచాయితీలు చైర్పర్సన్ ఖర్చు పరిమితి రూ.10 లక్షలు, వార్డు మెంబర్ ఖర్చు పరిమితి రూ.5 లక్షలు మించరాదన్నారు. ఈ సమావేశంలో ఐ.ఎన్.సి ప్రతినిధి బొర్రా కిరణ్, ఎఎపి ప్రతినిధి పి.హరి కృష్ణ, సిపిఐ(ఎం) ప్రతినిధి ఎన్.సి.హెచ్ శ్రీనివాస్, వైఎస్ఆర్సిపి ప్రతినిధులు పి.రాజశేఖర్, వి.యశోధర్ , టీడీపీ ప్రతినిధి యదుపాటి రామయ్య , జిల్లా రెవెన్యూ అధికారి ఎం.లక్ష్మీ నరసింహం, జిల్లా పరిషత్ సీఈఓ పి.సుశీల, జిల్లా పంచాయతీ అధికారి సీతా మహాలక్ష్మి, విజయవాడ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ ఎ.రవీంద్రరావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నూజివీడు మున్సిపాలిటీని మళ్లీ జగన్ ఖాతాలోనే వేస్తాం: మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ అప్పారావు



నూజివీడు,అక్టోబర్ 19 (వార్తాప్రభ) : ఏలూరు జిల్లా నూజివీడు మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా వైఎస్సార్సీపీ తరఫున కంచర్ల లవకుమార్ ఆదివారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా వైఎస్సార్సీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే మేకా ప్రతాప్ అప్పారావు మీడియాతో మాట్లాడుతూ... నూజివీడు మున్సిపాలిటీపై మరోసారి వైసీపీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. గత నాలుగైదు సార్లుగా నూజివీడు మున్సిపాలిటీని వైఎస్సార్సీపీ కైవసం చేసుకుంటూ వస్తోందని, ఆ రోజుల్లో ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ విజయాలు సాధించామని ఆయన గుర్తుచేశారు. గతంలో మున్సిపాలిటీలో 28, 30, 32 వార్డులు ఉన్నప్పుడు కూడా గెలుపొందామని, ప్రస్తుతం వార్డుల సంఖ్య 36కి చేరినప్పటికీ వైఎస్ జగన్మోహన్రెడ్డిపై ప్రజలకున్న అమితమైన ప్రేమతో మున్సిపాలిటీని మళ్లీ గెలుచుకుంటామని స్పష్టం చేశారు. ప్రస్తుత ప్రభుత్వ హయాంలో సంక్షేమ పథకాలు ప్రజలకు అందడం లేదని, నూజివీడులో ప్రజలందరూ ఇదే మాట చెబుతున్నారని ప్రతాప్ అప్పారావు పేర్కొన్నారు. గత రెండున్నరేళ్లుగా తమ పార్టీ శ్రేణులను ఎంతో భయభ్రాంతులకు గురిచేసినా, అక్రమ కేసులు బనాయించినా, ఇళ్లపై దాడులు చేసి కూల్చివేసినా కేడర్ ఎక్కడా చలించలేదని, పార్టీ మాత్రం మారలేదని ఆయన కొనియాడారు. అదే స్పూర్తితో ముందుకు సాగుతూ నూజివీడు మున్సిపాలిటీని కైవసం చేసుకుని వైఎస్ జగన్ ఖాతాలో వేస్తామని ప్రతాప్ అప్పారావు తేల్చిచెప్పారు.

# నూజివీడు మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ముగిసిన నామినేషన్ల పర్వం..

**● మున్సిపల్ చైర్మన్ పీఠానికి పోటీలో నిలిచిన ఆరుగురు అభ్యర్థులు**



ఏలూరు జిల్లా, నూజివీడు,అక్టోబర్ 19 (వార్తాప్రభ) : చైర్మన్ అభ్యర్థులుగా నామినేషన్లు వేసిన ఎన్డీఏ కూటమి బలపరిచిన అధికార తెలుగుదేశం పార్టీ నుండి బర్రె ఇళయరాజా, ప్రధాన ప్రతిపక్షం వైసిపి నుండి కంచర్ల లవ కుమార్, ఇండియా కూటమి బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థిగా బత్తుల లక్ష్మీ బాల కోటేశ్వరి, స్వతంత్ర అభ్యర్థిగా మున్సిపల్ మాజీ కౌన్సిలర్, నూజివీడు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఇందుపల్లి సత్య ప్రకాష్, మరో స్వతంత్ర అభ్యర్థిగా తోమ్మండ్రు విజయ సారథి, మరో ఇండిపెండెంట్ అభ్యర్థిగా చెలిగంటి వెంకటేష్ లు. మొత్తం 36 వార్డులకు గాను రెండవ రోజు 49 మంది వార్డు సభ్యులు నామినేషన్లు దాఖలు చెయ్యగా, కూటమి పార్టీల నుండి 38 మంది, వైసీపీ నుండి 11 మంది నామినేషన్లు వేసిన వార్డు సభ్యులు. నామినేషన్లు వేసేందుకు చివరి రోజు ఆదివారం భారీగా పెరిగిన నామినేషన్లు. కూటమి పార్టీల నుండి 31 మంది, వైసీపీ నుండి 52 మంది, స్వాతంత్ర్య అభ్యర్థులుగా ఆరుగురు, సీపీఐ నుండి 1, మొత్తంగా వచ్చిన 90 నామినేషన్లు. నామినేషన్ల ప్రక్రియ ముగిసిన అనంతరం 36 వార్డుల్లో బరిలో నిలిచిన 139 మంది వార్డు సభ్యులు. ఈ నెల 19వ తేదీన జరగనున్న నామినేషన్ల వెరిఫికేషన్ ప్రక్రియ. 21వ తేదీన తేలనున్న బరిలో ఉన్న అభ్యర్థుల జాబితా.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188